# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 10 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 354 | పేజీలు 08 | వెల : 6/-


## రష్యా సైన్యంలోని భారతీయులకు విముక్తి

**భారత్‌కు పంపేందుకు రష్యా ఓకే**

**ముగిసిన ప్రధాని మోదీ రష్యా పర్యటన**

**మోదీకి ఆ దేశ ప్రతిష్ఠాత్మక పురస్కారం**



**మాస్కో :** ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యా తన సైన్యంలో నియమించుకొన్న భారతీయులను విముక్తి కల్పించేందుకు, వారిని వీలైనంత త్వరగా భారత్ పంపేందుకు మంగళవారం అంగీకారం తెలిపింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జరిగిన భేటీలో ఈ అంశాన్ని భారత ప్రధాని మోదీ లేవనెత్తిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకొన్నదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. రష్యా సైన్యంలో 35-50 మంధి భారతీయలు పనిచేస్తుండొచ్చని విదేశాంగ శాఖ అంచనా వేసింది. ఇప్పటికే 10 మంది తిరిగి భారత్‌కు వచ్చేశారని విదేశాంగ శాఖ కార్యదర్శి వినయ్ తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్‌తో వివాదానికి పరిష్కారం యుద్ధ భూమిలో లభించదని, బాంబులు, బుల్లెట్ల మధ్య శాంతి ప్రయత్నాలు విజయవంతం కాలేవని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. పుతిన్‌తో భేటీ సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కీవ్‌లోని ఓ చిన్నారుల దవాఖానపై రష్యా క్షిపణి దాడులపై మోదీ మాట్లాడుతూ పిల్లలను చంపడం చాలా బాధాకరమని, గుండెను పిండేస్తున్నదని అన్నారు. కాగా, అంతకుముందు పుతిన్‌ను మోదీ ఆలింగనం చేసుకోవడంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం

మిగతా 8లో..

## రుణమాఫీ తర్వాతే 'స్థానిక' ఎన్నికలు

**పరీక్షలు వాయిదా వేయం**

**విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దు**

**పేద విద్యార్థులను దీక్షల పేరుతో రెచ్చగొట్టొద్దు**

**దమ్ము ధైర్యం ఉంటే కేటీఆర్, హరీశ్ కలిసి ఓయూలో దీక్ష చేయండి..**

**ప్రభుత్వమే వారికి రక్షణ ఇస్తుంది**

**మహబూబ్‌నగర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"నోటిఫికేషన్లు వాయిదా వేయాలని కొందరు విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుతున్నారు.. దళారీ మోసగాళ్ల ఉచ్చులో మీరు పడొద్దు. పేద విద్యార్థులను, పేద నేతలను దీక్ష పేరుతో రెచ్చగొట్టొద్దు.. దమ్ము ధైర్యం వుంటే, పరీక్షలు వాయిదా వేయాలని చేసే డిమాండ్‌లో వాస్తవం ఉంటే కేటీఆర్, హరీశ్‌రావు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ముందు ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటే మా ప్రభుత్వం, ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలు రక్షణ కల్పిస్తారు" అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. వన మహోత్సవంలో భాగంగా కలెక్టరేట్‌లో మొక్కలు నాటారు. అనంతరం ఇన్‌చార్జి మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డితో కలిసి ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, అధికారులతో సాగునీటి ప్రాజెక్టులు, విద్య,



మిగతా 8లో..

## రేవంత్.. బెల్టు షాపులను మూయలేదేం?

**ఏడు నెలలైనా హామీల అమలేది?**

**రాష్ట్ర ప్రజల్ని మోసగించిన కాంగ్రెస్**

**బీజేపీ మహిళా మోర్చా ధర్నాలో కిషన్‌రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో సోనియా, రాహుల్ సమక్షంలో ఆరు గ్యారెంటీలు, మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఎక్కడికి వెళితే అక్కడి దేవతలపై ఒట్టు పెడుతూ కాలయాపన చేస్తున్నారు తప్ప, ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలుచేయడం లేదని విమర్శించారు. మహిళలను వంచించిన కాంగ్రెస్ సర్కారుపై 'నారీ భేరి' పేరుతో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. డిసెంబ రు 9 తర్వాత సోనియమ్మ రాజ్యం వస్తుందని, రైతుల అప్పులన్నీ మాఫీ చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారన్నారు. కానీ, అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా ఆ హామీలు అమలు చేయక పోవడంతో అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ మాదిరిగానే పాలిస్తోంద న్నారు. కాంగ్రెస్ నేతలు తెలంగాణ ప్రజల్ని దోచుకుంటున్నారని, ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి వచ్చాక డబ్బుల కోసం ఒత్తిడి చేస్తున్నారని, బెదిరింపులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ప్రతినెలా 2500 ఆర్థిక సహాయం, యువతులకు స్కూటీలు, రూ.500కే వంటగ్యాస్ సిలిండర్ అంటూ ఇచ్చిన హామీలు కలగానే మిగిలిపోయాయని, ఇప్పటివరకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి మహిళకు రూ.20 వేలు బాకీపడ్డారని తెలిపారు. కల్యాణలక్ష్మి లేదని.. తులం బంగారం ఇవ్వలేదని, పింఛన్లపై అతీగతీ లేద ని విమర్శించారు. రేవంత్‌రెడ్డి అన్ని ప్రభుత్వ, లిటిగేషన్ భూములు అమ్మే పనిలో పడ్డారన్నారు. కేసీఆర్ పదేళ్లపాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ కూడా ఇవ్వడంలేదని చెప్పారు. మాదకద్రవ్యాలను నిర్మూలిస్తామని చెబుతున్న రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో బెల్టు షాపులను ఎత్తివేస్తామన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంతవరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

## ప్రజలతో నేతలకు కొంత గ్యాప్ వచ్చింది

**మా ఓటమికి అనేక కారణాలు**

**చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం**

**మాకు, కాంగ్రెస్‌కు తేడా 4 లక్షల ఓట్లు**

**క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పోరాటాలు చేస్తాం**

**ఫిరాయింపులతో నష్టమే ఎక్కువ**

**ఢిల్లీలో మీడియాతో కేటీఆర్, హరీశ్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పరిపాలనాపరమైన అంశాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వటం వల్ల ప్రజలతో తమకు కొంత గ్యాప్ వచ్చిందని, కర్ణుని చావుకు అనేక కారణాలు అన్నట్టు తమ ఓటమికి అనేక కారణాలున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, మాజీ మంత్రి, ఆ పార్టీ సీనియర్ నేత టీ హరీశ్‌రావు పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఈ ఇద్దరు అగ్రనేతలు మంగళవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుంటున్నామని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చటం వల్లే ఓటమిపాలయ్యామనేది సరైన నిర్ధారణ కాదని పేర్కొన్నారు. తాము చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పుకోలేకపోయామన్నారు. తమ వైఖరి కొంత మార్చుకోవాల్సిన అవసరమున్నదని అభిప్రాయపడ్డారు. తాము చేసిన అభివృద్ధి వల్లె హైదరాబాద్‌లో అన్ని సీట్లను గెలిచామని కేటీఆర్ అన్నారు. తాము చేసిన అభివృద్ధి, ప్రజా అనుకూల విధానాల వల్లనే తమకు 39 సీట్లు వచ్చాయని చెప్పారు. మరో 14 స్థానాల్లో 6 వేల ఓట్లతో ఓడిపోయామని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి తమకు కేవలం 4 లక్షల ఓట్ల తేడాయే ఉన్నదనే విషయాన్ని గమనించాలని ఆయన గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేసినా ఓటమి పాలయ్యారని ఆయన ఉదహరించారు. ఏపీలో పవన్‌కల్యాణ్ విడిగా పోటీచేసి ఉంటే ఫలితాలు వేరుగా ఉండేదని అభిప్రాయపడ్డారు. ఏపీలో ప్రతిరోజూ జనంలో ఉండే కేతిరెడ్డి ధర్మవరంలో ఓటమి పాలైన ఉదంతాన్ని గుర్తుచేశారు. ఏపీలో జగన్‌ను ఓడించేందుకు షర్మిలను పావులా ఉపయోగించారని అభిప్రాయపడ్డారు.

**ఫిరాయింపులతో నష్టమే: హరీశ్‌రావు**

పార్టీ ఫిరాయింపులతో లాభం కన్నా నష్టమే ఎక్కువ అని హరీశ్‌రావు పేర్కొన్నారు. గతంలో పార్టీ ఫిరాయింపుల వల్ల బీఆర్ఎస్ పార్టీకి పెద్దగా లాభం జరగలేదని, తమ పార్టీలో చేరిన 10 మంది ఓడిపోయారని గుర్తుచేశారు. పార్టీ ఫిరాయింపుల నిషేధ చట్టంపై సుప్రీంకోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నదని, ఆ తీర్పు ప్రకారం స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని

మిగతా 8లో..

## చట్నీలో చిట్టెలుక


**సుల్తాన్‌పూర్ జేఎన్టీయూలో విద్యార్థుల ఆందోళన**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సంగారెడ్డి జిల్లా పుల్కల్ ఉమ్మడి మండలం సుల్తాన్‌పూర్ గ్రామ శివారులోని జేఎన్టీయూ కాలేజీ క్యాంటీన్‌లో సోమవారం రాత్రి చట్నీలో చిట్టెలుక కనిపించింది. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. కాగా గతంలో సాంబార్‌లో పలుమార్లు బొద్దింకలు, ఈగలు వచ్చాయని విద్యార్థులు చెబుతున్నారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు. నాణ్యమైన భోజనం పెట్టట్లేదని కొన్ని రోజుల క్రితం ధర్నాలు కూడా చేసినట్టు చెప్పారు. అయినప్పటికీ అధికారుల్లో చలనం లేదని వాపోయారు. ఫుడ్ కాంట్రాక్టర్‌ను మార్చాలని కోరగా.. దానికి స్పందించిన ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ధర్మేందర్ హాస్టల్‌ను తనిఖీ చేయగా.. బాలుర హాస్టల్ పరిశుభ్రంగా లేకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు గుర్తుచేశారు. అంతేకాకుండా అక్కడున్న భోజన నమూనాలను సేకరించి ల్యాబ్‌కు కూడా పంపించారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి చట్నీలో ఎలుక తిరగడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందారు.

## వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. కల్యాణ మహోత్సవానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అమ్మవారికి ప్రభుత్వం తరఫున మంత్రి కొండా సురేఖ పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని 27 చీరలు, స్వామివారికి 11 పంచెలతో అలంకారం చేశారు. బల్కంపేట ఎల్లమ్మను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, రాజకీయ నేతలు దర్శించుకున్నారు. పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. పొన్నానికి స్వాగతం పలికే సమయంలో స్వల్పంగా తోపులాట జరిగింది. దీంతో ప్రొటోకాల్ పాటించకపోవడంతో పొన్నం అలకబూనారు. కలెక్టర్ అనుదీప్‌కు పొన్నం ప్రభాకర్ ఫోన్ చేసి అసహనం వ్యక్తం చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
10-07-2024
2

## విద్యార్థులకు వైద్య పరీక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త. మెండోరా

పోచంపాడు చౌరస్తా గురుకుల పాఠశాల(బాలుర) కళాశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు పోచంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారిచే నిర్వహించడం జరిగింది విద్యార్థులు ఆరోగ్యపట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాలు పరిశుభ్రత వర్షాకాలంలో వచ్చే సీజన్ వ్యాధుల పట్ల జాగ్రత్త తీసుకోవాలని సూచనలు ఇవ్వడం జరిగింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాకేష్ వారి సిబ్బంది ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తార సింగ్ స్టాఫ్ నర్స్ యే త్మ ఆశ వర్కర్ అరుణ పాల్గొన్నారు

## ఈ నెల 20న ఊరపండుగ...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఈ నెల 20శనివారం రోజున బోధన్ ఊర పండుగ జరుపనున్నట్టు గ్రామ కమిటీ సభ్యులు ప్రకటించారు.మంగళవారం బోధన్ పట్టణంలోని నడి ఊర్ల హనుమాన్ మందిరం వద్ద గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్నికులాల పెద్దలతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సమా వేశంలో ఊరపండుగకు సంబంధించి ఈ నెల 12శుక్రవారం ఉదయం 11 గంటలకు గ్రామం నడి బొడ్డున ముడుపు వేయడం జరుగుతుందని,అనంతరం 20వ తేదీ శనివారం ఊర పండుగని నిర్వహించడం జరుగుతుందని బోధన్ గ్రామ కమిటీ సభ్యులు తీర్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని, అందరూ ఆయురారోగ్యాలతో బాగుండాలని గ్రామ దేవతలను మొక్కుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బాగారెడ్డి యాదవ్,కమిటీ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

## చెరువులో పడి మహిళ మృతి..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

కాలకృత్యాలు తీర్చుకొనేందుకు వెళ్లిన మహిళ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన ఘటన ఎడపల్లి మాండలంలోని జంలం గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. జంలం గ్రామానికి చెందిన మీన రాజమణి అనే (54) సంవత్సరాల మహిళకు గత కొన్ని సంవత్సరాలుగా మతిస్థిమితం సరిగ్గా లేక అనారోగ్యంతో బాధపడుతున్నదని ఈక్రమంలో సోమవారం ఉదయం కాలకృత్యాలు తీర్చుకొనేందుకు గ్రామ శివారులోని చెరువు వద్దకు వెళ్లి కనబడకుండా పోయిందని తెలిపారు. మంగళవారం ఉదయం గ్రామ చెరువులో మహిళ శవం తేలిఉండడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారని తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మహిళ శవాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుటుంబీకుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కనీస సౌకర్యాలు కరువు

### వేంటనే విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వినతి



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు కనీస వసతి సౌకర్యాలు కరువైనయని ఏఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య నిజామాబాద్ జిల్లా సమితిగా జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల సందర్శించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలు ప్రారంభం అయినా విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకపోవడం దాంతో పాటు ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, బాల బాలికలకు వేరువేరుగా సరైన టాయిలెట్స్ లేకపోవడం దాంతోపాటు విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో వున్నాయన్నారు. కావున ఈ సమస్యలు పరిష్కారం చేయాలని జిల్లా విద్య శాఖ కార్యాలయంలో కోఆర్డినేటర్ శ్రీనివాస్ కు సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కారం చేయాలని వినతిపత్రం అందజేశారు. కావున తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, నాయకులు నవీన్, వంశి, సుధాకర్ పాల్గొన్నారు.

# పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### పాఠశాలల్లో మౌలిక వసతుల పనులు పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా ప్రభుత్వ బడులలో కొనసాగుతున్న పనులను వేగవంతంగా చేపట్టి సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. మాక్లూర్,మండలములోని ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు వీలుగా చేపట్టిన పనులను పరిశీలించారు.మాక్లూర్ మండలంలోని ముల్లంగి, బొంకన్పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాన్ని, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సందర్శించారు. పాఠశాలల్లో వంట గది, వరండా, అదనపు గదులు, వాటర్ సంప్, టాయిలెట్స్ తదితర నిర్మాణాలు, మరమ్మతు పనులను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథనీరు సరఫరా జరుగుతోందా, వాటర్ సప్లై కనెక్షన్ ఉందా, నీటి సరఫరా విషయమై సర్వే బృందాలు వచ్చి వివరాలు సేకరించాయా? అని ఆరా తీశారు. ఇప్పటికే చాలావరకు పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని,ఇంకనూ పలు స్కూళ్లలో వివిధ దశల్లో కొనసాగుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని, కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన పనులను మాత్రమే చేపట్టాలని,నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. వర్షాకాలం సీజన్ అయినందున పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకుని,అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. నర్సరీని సందర్శించిన సందర్భంగా,ఆయారకాల మొక్కలు పెంచుతున్న తీరును పరిశీలించారు.వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటి పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట మాక్లూర్, ఒదిపేట్, మండల ప్రత్యేక అధికారులు ముత్తెన్న, జగన్నాథ చారి, పంచాతీరాజ్ ఈ భావన్న,మాక్లూర్ ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి,ఎ ఈ శ్రీనివాస్ ఎ పి ఒ,ఓంకార్,ఎ పి ఎం అనీల్,శ్రీహరి ముల్లంగి గ్రామ స్పెషల్ ఆఫీసర్, డాక్టర్ ఉమామ సాహెర్, ఆయాగ్రామాల మాని సర్పంచులు, పావని శ్యామ్ రావు,సాయమ్మ,గ్రామ పెద్దలు శ్యామ్ రావు, ఉన్నారు.

## జీవో 10ని రద్దు చేయాలి

### సమ్మె ఒప్పందాలను అమలు చేయాలి

### ధర్నా చౌక్ వద్ద దీక్షలు ప్రారంభించిన సిఐటియు

### జిల్లా కార్యదర్శి నూర్జహాన్

### దీక్షలకు సంఘీభావం తెలిపిన రిటైర్డ్ ఉద్యోగుల

### జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రామ్మోహన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అంగన్వాడి ఉద్యోగులను 65 సంవత్సరాల పూర్తయిన వారికి అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తూ ఇంటికి పంపుతూ ఇచ్చిన జీవో 10ని వెంటనే రద్దు చేయాలని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, యూనియన్ జిల్లా కోశాధికారి చంద్రకళ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు నిరువధిక సమ్మె చేయడం జరిగిందని అన్నారు. ఆ సమ్మె సందర్భంగా గత టీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతామని మరియు పెన్షన్ విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. అనంతరం రాష్ట్రంలో ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి సీతక్కకు, ఉన్నతాధికారులకు పలుమార్లు దృష్టికి తీసుకెళ్లిన సందర్భం ఉందన్నారు. గత ప్రభుత్వం జీవో 10 ఇచ్చి తక్కువ బెనిఫిట్ తో బలవంతంగా రిటైర్మెంట్ చేస్తుంటే వ్యతిరేకించడం జరిగిందని, దానిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా టీచర్లు హెల్పర్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా జీవో 10ని అమలు చేయాలని సర్క్యులర్ జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఆమె అన్నారు. ఈ జీవో అమలు చేయడం వలన రాష్ట్రవ్యాప్తంగా పదివేల మంది అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తక్కువ బెనిఫిట్ ఇచ్చి అన్యాయంగా తొలగించడానికి వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి, జగదాంబ, అరుణ, లక్ష్మి, రోజి, సునంద, అవ్వ, గంగు, గౌరీ, లక్ష్మీబాయి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెల్నెస్ సెంటర్ సమస్యలు పరిష్కరించాలి

### కమిషనర్ ను కోరిన రిటైర్డ్ ఉద్యోగులు

### వెల్నెస్ సెంటర్ ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ మకరంద్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వెల్నెస్ సెంటర్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ దృష్టికి తీసుకెళ్లారు. సంఘం అధ్యక్షుడు కే రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఇటీవల వెల్నెస్ సెంటర్ కు అదనపు సౌకర్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పలుసార్లు కలెక్టర్ ను, మున్సిపల్ కమిషనర్ ను కలిశారు. ప్రస్తుతం ఉన్న వెల్ నెస్ సెంటర్ అరకొర వసతులతో నడుస్తోందని, డాక్టర్లు కూర్చోవడానికి, ఒ.పి. సేవలందించడానికి, డెంటల్, ఈసీజీ, ఫిజియోథెరపీ సర్వీసులు పూర్తిగా నిలిచిపోయాయని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పరిస్థితిని సరిదిద్దాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ను, మున్సిపల్ కమిషనర్ ను కలిసినట్లు వాళు తెలిపారు. పెన్షనర్ల కోరిక మేరకు మున్సిపల్ కమిషనర్ మకరంద్, డిప్యూటీ కమిషనర్, ఇతర సిబ్బంది వెల్నెస్ సెంటర్ ను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న ఎకామిడేషన్ సరిపోవటం లేదని, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు వెల్నెస్ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కృష్ణవేణి కమిషనర్ కు వివరించారు. ప్రక్కనున్న బాత్రూములు శుభ్రం చేసి వాడుకునే విధంగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా అందుబాటులో ఉన్న రూమ్స్ కూడా పరిశీలించారు. రెండు, మూడు రోజుల్లో అదనపు వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కమిషనర్ తో పాటు పెన్షనర్ల సంఘ నాయకులు రామ్మోహన్ రావు, ప్రసాద్ రావు, రాధా కిషన్, భోజారావు, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## నాయకత్వపు లక్షణాలు పెంపొందించడానికి పార్లమెంటరీ స్థాయి ఎన్నికలు

### ఎన్జీఎస్ చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్

### ఎన్ జి ఎస్ పాఠశాలలో విద్యార్థుల పార్లమెంటరీ ఎన్నికలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యార్థి దశ నుంచే నాయకత్వపు లక్షణాలతో పాటు ఓటు విలువను తెలిపేందుకే పాఠశాలలో పార్లమెంటరీ స్థాయి ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తున్నామని నవ్యభారతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్ అన్నారు. నగరంలోని దాస్ నగర్ లో గల నవ్యభారతి గ్లోబల్ స్కూల్లో విద్యార్థుల పార్లమెంటరీ స్థాయి ఎన్నికలను నిర్వహించారు. పాఠశాల హెడ్ బాయ్ గా శ్రీపాద్, తన్మాయి, హెడ్ గర్ల్ గా లాస్య, రిత్ 2024 - 25 సంవత్సరానికి గాను విద్యార్థులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, ఓటు విలువను ప్రతి విద్యార్థికి తెలియజేయడానికి పార్లమెంటరీ ఎన్నికలు నిర్వహించామని వారు అన్నారు. ఉద్యోగాల రిత్యా తమ తల్లిదండ్రులు ఓటు హక్కును వినియోగించు కోలేకపోతున్నారని, ఓటు హక్కు విలువను తల్లిదండ్రులకు, ఇరుగుపొరుగు వారికి తెలియజేయాలని విద్యార్థులకు తెలియజేశారు. తమ పాఠశాల నుంచి 10 మంది విద్యార్థులు ఎన్నికల్లో పాల్గొన్నారని, ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారని వారు తెలిపారు. వీరిలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, కల్చరల్ కెప్టెన్ లను విద్యార్థులు ఎన్నుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఆంటోనీ, హెచ్ఆర్ లత, వైస్ ప్రిన్సిపల్ సరిత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలి

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి

### చందూరి హన్మాండ్లు యాదవ్...

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలని బిజెపి కామారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చంద్రి హనుమాన్లు యాదవ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 2లక్షల రైతు రుణమాఫీ చేస్తాం కానీ చేయలేదు, రైతు భరోసా పేరిట భూమి ఉన్న రైతు తో పాటు ,కౌలు రైతులకు కూడా ఏడాదికి ఎకరానికి 15000 ఇస్తాం , భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి 12000 ఇస్తాం,వివిధ కారణాలతో పంట నష్టపోతే నష్టపరిహారమందేలా పంటల బీమా అమలు చేస్తాం,మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానం చేస్తాం,భూమిలేని రైతు కుటుంబాలకు రైతు బీమా పథకం వర్తింప చేస్తాం లి పోడు భూముల రైతులకు, అసైన్ భూముల లబ్ధిదారులకు క్రమ, విక్రయాలతో పాటు సహా అన్ని యజమాని హక్కులు కల్పిస్తాం అదేవిధంగా ధరణి పోర్టల్ రద్దుచేసి దాని స్థానంలో భూములకు రక్షణ కల్పించే విధంగా సారికొత్త రెవెన్యూ వ్యవస్థ తీసుకొస్తాం అని చెప్పినటువంటి ప్రభుత్వం పైన చెప్పినటువంటి ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు అమలు చేయకపోవడం ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు పూర్తికావస్తున్న ప్రభుత్వం ఇచ్చిన హామీల విషయంలో ఎటువంటి చలనం లేదు ఇప్పటికైనా ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినటువంటి రైతు డిక్లరేషన్ సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహిస్తూ ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నాడు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ ఫిరాయింపులకు మేము వ్యతిరేకమని చెప్పి ,ఇప్పుడు మాత్రం అధికారం కోసం ఇంతకు దిగజారుతున్నాడు.రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.

TIMES OF VARTHA (10-07-24)FF_times of varha main (13-2).qxd 7/10/2024 6:06 AM Page 3



# ఏటీఎం తరలించకపోయిన దొంగల ముఠా

### పెట్రోలింగ్ చేయకపోవడమే దొంగతనాలకి కారణం ప్రజల ఆరోపణలు

టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో ఈరోజు ఉదయం 3 గంటల ప్రాంతంలో ఎస్బిఐ వద్దగల ఏటీఎం నో దొంగలించుకుని పోయారు ఏటీఎంలో ముగ్గురు దొంగలు చొరబడి వాహనంలో ఎక్కించి తీసుకెళ్లి నా సంఘటన సిసి పుటేజ్ లో అగుపిస్తుంది ఏటీఎం బాక్స్ ను వాహనంలో కర్ణాటక సరిహద్దు ప్రాంతానికి తరలిస్తూ ఏటీఎం బాక్స్ లోని రూ.3.95 లక్షల రూపాయలు తీసుకొని ఏటీఎం బాక్స్ ను అక్కడ పడేసి పారిపోయారు . దొంగలను పట్టుకోవడానికి జిల్లా పోలీసు యంత్రాగం మూడు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపడుతున్నారు. సంఘటన స్థలానికి బాన్సువాడ డిఎస్పి బిచ్కుంద సీఐ సందర్శించారు ఏకంగా ఏటీఎం బాక్స్ దొంగలించడం పట్ల పోలీసుల పనితీరుపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారి పక్కన గల ఎస్బిఐ ఏటీఎం లో చోరీ జరగడం పోలీసులు సరైన పెట్రోలింగ్ చెయ్యక పోవడం వల్లే ఈ చోరీ జరిగినట్టు గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. బిచ్కుంద మండల కేంద్రంలో పోలీసులు ఏర్పాటుచేసిన నిఘాకేంద్రాలు పనిచేస్తున్నాయో లేదో తెలియడం లేదు కానీ ఇటువంటి సంఘటనలు జరిగితే మాత్రం ప్రైవేట్ వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న జరుగుతుంది ఇసుక తరలిస్తున్న స్థలంలో ఎటువంటి గొడవలు జరిగిన క క్షణాల్లో అక్కడ ఉండే పోలీసులు ప్రధాన రహదారిపై దొంగతనం జరిగిన ప్రజల ఆస్తులపై దొంగతనాలు జరిగిన తొందరగా స్పందించట్లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు తొందరలోనే దొంగలను పట్టుకుంటామని బిచ్కుంద సీఐ నరేష్ తెలిపారు.

## నెల్లుట్ల వేణు గోపాలరావుకు జ్యోతిష్య రత్న అవార్డు పురస్కారం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కె పీ హెచ్ బీ కాలనీ కి చెందిన ప్రముఖ జ్యోతిష్య సిద్ధాంతి నెల్లుట్ల వేణు గోపాలరావు కి జ్యోతిష్య రత్న అవార్డు ప్రదానం జరిగింది.ఈ నెల 07 వ తేదీన,హబ్సిగూడ,కినారా గ్రాండ్ లో,జరిగిన వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో,ఈ పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భగా పలువురు వక్తలు జ్యోతిష్య విభాగంలో నెల్లుట్ల సేవలను కొనియాడారు.విశ్వ జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు దైవజ్ఞ శర్మ, పుచ్చా శ్రీనివాస రావు,పాలపర్తి శ్రీకాంత శర్మ,ఎల్ ఎస్ సిద్ధాంతి,పెంద్యాల సూర్యం శర్మ పాల్గొన్నారు...

## బిచ్కుంద లో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

బిచ్కుంద మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బిచ్కుంద శాఖ ఆధ్వర్యంలో 76వఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఏబీవీపీ గద్దె పైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముప్పిడి వెంకట్ అఖిల భారతీయ పతాకాన్ని ఎగరవేసి న అనంతరం మాట్లాడుతూ, విద్యార్థుల్లో జ్ఞానం, శీలం, ఏ కథ ,పెంపొందిస్తూ, దేశభక్తి వైపు విద్యార్థులని నడిపిస్తూ ,దేశంలోనే ప్రథమ స్థానంలో ఏబీవీపీ ఉందని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, కౌలాస్ వెంకట్, భూమి ఫౌండేషన్ అధ్యక్షులు బస్వరాజ్ ,సాయిలు, ఏబీవీపీ నాయకులు గాలమే విటల్ ,సాయిరాం, శ్రీకాంత్, రాహుల్, బాలు, గణేష్ ,మహిళా కన్వీనర్ ప్రియాంక ,శ్రావణి, అనురాధ వివిధ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల నుండి స్మశాన వాటికను కాపాడండి

### కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని కేకే ఓసిపి సమీపంలోని స్మశాన స్థలాన్ని పూస్కూరి పవన్ కుమార్ అనే వ్యక్తి, ఆ స్థలం తనదంటూ,ట్రాక్టర్ లతో చదును చేస్తూ, సమాధులను తొలగించి, స్మశాన స్థలాన్ని కబ్జా కు పాల్పడుతున్నాడని వెంటనే కబ్జా కోరల నుండి స్మశాన వాటికను కాపాడుతూ,కబ్జాకు యత్నించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణంలోని పాత బస్టాండ్,యాపల్, అంగడి బజార్ వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం మండల తహశీల్దార్ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు మాట్లాడుతూ,గత 60 సంవత్సరాలుగా పట్టణంలోని సుమారు 8 ఏరియాలకు చెందిన ప్రజలు ఆ స్థలంలో వారి సంబంధికులకు అంత్యక్రియలు నిర్వహించి, సమాధులు కట్టుకోవడం జరిగిందని తెలిపారు.జాతీయ రహదారికి అనుకొని ఉన్న స్థలం కావడం, సమీపంలో టోల్ ప్లాజా ఏర్పాటు కావడంతో ఆ భూములకు విపరీతంగా ధరలు పెరిగాయని గమనించిన పుస్కూరి పవన్ కుమార్ అనే వ్యక్తి ఆ భూమిని తనదంటూ గత ఆదివారం ట్రాక్టర్లతో ఆ స్థలాన్ని చదును చేపిస్తూ, సుమారు 8 ఏరియాలో ప్రజల సంబంధికుల స్మృతిగా నిర్మించుకున్న సమాధులను తొలగించి,కబ్జా చేసే ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.వారి ప్రయత్నాన్ని స్థానికులు,యువకులు పోలీసు శాఖ సహాయంతో అడ్డుకోవడంతో,కబ్జా ప్రయత్నం తాత్కాలికంగా నిలిచిపోయింది.మరల స్మశాన వాటికను కబ్జా కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గత పది సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో వైకుంఠ దామం నిర్మాణం చేయాలని కోరుతున్నప్పటికీ,అది అమలు కాలేదని,ప్రజల సౌకర్యార్థం వెంటనే వైకుంఠధామాన్ని నిర్మించాలని కోరారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలోని నిరుపేద ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు,నిరంతరం అండగా ఉండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే,ఏనుగు రవీందర్ రెడ్డి తీరు పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,హర్షం వ్యక్తం చేస్తున్నారు .నిజామాబాద్ హాస్పటల్లో, నియోజకవర్గలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలని పరామర్శించి ,డాక్టర్లతో మాట్లాడి వారికి తొందరగా నయం కావాలని కోరుతున్నారు.ఆయన వెంట బాన్సు వాడ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు, ఉన్నారు.

## సింగరేణి భవిష్యత్తుకై కొత్త గనులు తీసుకురావాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కేంద్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి బొగ్గు గనుల వేలంపాటను వెంటనే వెనక్కి తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి,సింగరేణి భవిష్యత్తుకై అదేవిధంగా కోల్ బెల్ట్ ఏరియాలో నిరుద్యోగ సమస్య లేకుండా ఉండేందుకు సింగరేణికి నూతన గనులను తీసుకురావాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ తెలిపారు. మంగళవారం ఆయన ఏరియాలోని కేకే 5 గని పై నిర్వహించిన ద్వార సమావేశం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ కార్మికులను కలిసి, వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బుధవారం అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ముందు నిర్వహించూ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా జులై 18న సింగరేణి భవన్ ముందు జరుగు ధర్నాకు సైతం సింగరేణి కార్మికులు, కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలు, యువకులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఏరియాలోని శ్రావణ్ పల్లి గని వేలంపాట రద్దు చేయాలని, ప్రైవేట్ సంస్థలకు అమ్మకూడదని, సింగరేణి పరిధిలో ఉన్నటువంటి బొగ్గు గనులను సింగరేణి యాజమాన్యం నడపాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఒకపక్క సింగరేణి ప్రైవేటీకరణ తాము చేయడం లేదంటూనే, సింగరేణిలోని బొగ్గు గనులను ప్రైవేటు వారికి అమ్ముతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలైన కోల్ ఇండియా, సింగరేణి లకు కొత్త గనులు కేటాయించకుండా, వేలంపాటలో ప్రైవేటు వారికి కట్ట పెట్టాలనే నిర్ణయాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఇప్పటివరకు బొగ్గు పరిశ్రమలో 33 శాతం వాటాలను ప్రైవేట్ వారికి అమ్మడం జరిగిందని, ఇంకా 20 శాతం వాటాలు గనుక అమ్మకాలు జరిగితే, రాబోయే రోజుల్లో ప్రభుత్వ రంగ పరిశ్రమలైన కోలిండియా, సింగరేణి లను కాపాడుకోలేమని తెలిపారు. ఇదే జరిగితే రాబోయే రోజుల్లో వేతన కమిటీలు ఉండవని, కార్మిక చట్టాలను కాపాడుకోలేని పరిస్థితి సింగరేణిలో దాపరిస్తుందన్నారు. సింగరేణి పరిరక్షణకు, ఉద్యోగ భద్రతకై అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన ఆందోళన కార్యక్రమాలలో కార్మికులు భాగస్వాములై, విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా కార్మిక సంఘాలు సైతం కలిసికట్టుగా, ఐక్య పోరాటాలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. కోల్ బెల్ట్ ప్రాంతంలోని నిరుద్యోగులు, యువకులు, ప్రజలు ఈ ఆందోళన కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, కేకే 5 గని పిట్ కార్యదర్శి సంకె వెంకటేష్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి బేతి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డిని కలిసిన ఎన్పీడీసీఎల్ సిబ్బంది



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ ఎంపీడీసీఎల్ కూ సంబంధించిన సీ ఎల్ లు మంగళవారం బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డిని కలిసి వారి సమస్యేలని విన్న వించుకోవటం జరిగింది. ఏనుగు రవీందర్ రెడ్డి వారి సమస్యలను విని అందుకు సానుకూలంగా స్పందించి సంబందించిన మంత్రి తో మాట్లాడి సమస్య పరిష్కారయ్యే ఏవిధంగా చూస్తానని చెప్పడం జరిగింది. అందుకుగాను ఎన్పీడీసీఎల్ సిబ్బంది ఏనుగు రవీందర్ రెడ్డి కి ధన్యవాదములు తీలుపుతూ హర్షమ్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ పరిధిలోని ఎన్పీడీసీఎల్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# డివిజన్ లో పెండింగ్ పనులను సకాలంలో పూర్తి చేయండీ



### నూతన కమిషనర్ అపూర్వ చౌహన్ ను కలసిన ఎమ్మెల్యే కృష్ణా రావు

### సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తాం...

### ప్రొటోకాల్ పాటించకపోతే సహించేది లేదు... ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పెండింగ్ పనులను సకాలంలో పూర్తిచేయండీ.మస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తాం.ప్రొటోకాల్ పాటించకపోతే సహించేది లేదు.వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై సత్వరం స్పందించండి.కూకట్పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహన్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ల బేటీ.ఈ సందర్భంగా సమస్యల ప్రస్తావన.సత్వర పరిష్కారానికికై వినతి...కూకట్పల్లి నియోజకవర్గంలో పెండింగ్ పనులను పూర్తిచేయడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కరంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మాధవరం క్రిష్ణారావు కూకట్పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహన్ను కలిసి కోరారు. మంగళవారం ఉదయం కూకట్పల్లి నియోజకవర్గం కార్పొరేటర్లతో కలిసి జోనల్ కమీషనర్ కార్యాలయంలో అపూర్వ చౌహాన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని పరిస్థితులను వివరించారు. వర్షాకాలంలో నెలకొనే సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా జోనల్ కమీషనర్కు సూచించారు. చెరువులు, కుంటలలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించడం ద్వారా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. నాలాలలో పేరుకుపోయిన చెత్తాచెదారాలు మట్టి(సిల్ట్) తొలగించడం ద్వారా నాలాలు పొంగిపొర్ల కుండా మురుగునీరు పరిసర కాలనీలు, బస్తీలను ముంచెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హాయాంలో సుమారు వందకోట్ల రూపాయలకు పైగా నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులను మొదలుపెట్టడం జరిగిందని, అట్టి పనులను సకాలంలో పూర్తిచేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పెండింగ్ పనులను పూర్తిచేసేలా చొరవ తీసుకోవాలని కోరారు. కూకట్పల్లి నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం. కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటంతో పాటు ఎప్పుడు పిలిచినా వచ్చేందుకు సిద్ధమని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. కూకట్పల్లి, మూసాపేట సర్కిళ్లకు చెందిన అధికారులు ఎవరైనా పనితీరులో నిర్లక్ష్యం వహిస్తే బదిలీ చేసి కొత్తగా సమర్థవంతమైన అధికారులను నియమించాలన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ల ప్రోటోకాల్ విషయంలో ఏ చిన్న లోటుపాట్లకు తావులేకుండా చూడాలని జోనల్ కమీషనర్ ను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్న ప్రజా ప్రతినిధుల విషయంలో అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని ఓల్డ్బోయిన్పల్లి, బాలానగర్, ఫతేనగర్, మూసాపేట, అల్లాపూర్, బాలాజీనగర్, కేపీహెచ్ బి కాలనీ, కూకట్పల్లి డివిజన్ల పరిధిలో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్లు ముద్దం నర్సింహ్మాయాదవ్, ఆవుల రవీందర్రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, సబీహా గౌసుద్దీన్, పగుడాల శిరీషాబాబురావు, మందడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణరావులు అందించిన వినతి పత్రాలను జోనల్ కమీషనర్ కు అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి కార్పొరేటర్లు సూచించిన స్థానిక సమస్యల పరిస్కారం కోసం నిధులను వెచ్చించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు...

## రాజపేట ఎస్ఐగా నాగుల ఉపేందర్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - రాజాపేట



రాజపేట ఎస్ఐ గా నాగుల ఉపేందర్ యాదవ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఇప్పటివరకు 14 నెలలపాటు చక్కటి బాధ్యతలు నిర్వర్తించిన సుధాకర్ రెడ్డి బదిలీపై కుషాయి గూడ పోలీస్ స్టేషన్ కు వెళ్లగా అదే పోలీస్ స్టేషన్ నుండి నాగుల ఉపేందర్ యాదవ్ రాజపేట ఎస్ఐ గా బదిలీ అయి బాధ్యతలు చేపట్టారు. సహకరించిన ప్రజాప్రతినిధులకు నాయకులకు జర్నలిస్టులకు సుధాకర్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.లా అండ్ ఆర్డర్ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్ యాదవ్ కోరారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 10-07-2024


## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



### షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం లోని సిసిడి ఫంక్షన్ హాల్ ఆవరణలో మంగళవారం బాన్సువాడ ఎంఎల్ఏ పోచారం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చందూర్ గ్రామంలో కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు పన్నెండు (12)కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ జరిగింది.ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డిఓ చందూర్ ఎమ్మార్వో,మాజీ ఎంపీపీ లావణ్య రాంరెడ్డి,మాజీ జడ్పీటీసీ అంబర్ సింగ్,మాజీ సర్పంచ్ కర్లం సాయరెడ్డి,ప్యాక్స్ అధ్యక్షుడు ప్యారం అశోక్,మాజీ ఏఎంసి చైర్మన్ కవిత అంబర్ సింగ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోతరాజు శ్రీనివాస్,మదరపు రాంరెడ్డి,మద్దూరి రాజారెడ్డి,ఆరేలా జయరాం, గుర్ల మల్లయ్య, గుర్ల సాయిలు,పుల్లయ్య,బాలకిషన్ గౌడ్,లతీఫ్ తోపాటు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## పదవిపై ఉన్న ధ్యాస ప్రజా సమస్యలపై లేదు

### బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్
### పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు మంత్రి పదవి ఉన్న ధ్యాస ప్రజా సమస్యలను పరిష్కరించడం ఎందుకు లేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ ప్రశ్నించారు.మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని తాంద్ర పాపారాయుడు ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బిజెపి మంచిర్యాల అసెంబ్లీ నియోజక వర్గస్థాయి సమావేశానికి ఆయన బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథ్, శ్రీనివాస్ లు మాట్లాడుతూ,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు.రైతు రుణమాఫీ,రైతు భరోసా పేరుతో రైతులను,ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి పేరుతో నిరుద్యోగ యువతను, ప్రతి మహిళకు 2500 రూపాయలని మహిళలను, పెన్షన్ పేరుతో వృద్ధులను, వికలాంగులను, ఈ విధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఘాటుగా విమర్శించారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు నియోజవర్గ సమస్యలను గాలికి వదిలేసి, మంత్రి పదవి కోసం హైదరాబాద్, ఢిల్లీ ల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్నాడని మండి పడ్డారు. మంచిర్యాల అసెంబ్లీలో ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డులో అనేక సమస్యలు నెలకొన్నాయని, వాటిని పరిష్కరించకుండా మంత్రి పదవి కోసం పైరవీలు చేస్తున్నాడని ఆరోపించారు. గ్రామాలలో కనీసం బ్లీచింగ్ పౌడర్ అందించలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, వర్షాకాలంలో పారిశుద్ధ్య నిర్వ హణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందని విమర్శించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నియోజక వర్గంలోని అన్ని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోనే శ్యాం సుందర్ రావు, రజినీష్ జైన్, నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, పురుషోత్తం జాజు, మున్నరాజా సిసోడియా, తోట మల్లికార్జున్, ముదాం మల్లేష్, మోటపలుకుల తిరుపతి, జోగుల శ్రీదేవి, ఎనగందుల కృష్ణమూర్తి, గుండా ప్రభాకర్, వంగపల్లి వెంకటేశ్వర రావు, సత్రం రమేష్, వీరమల్ల హరి గోపాల్, గోపతి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాపూర్ ఆరోగ్య ఉప కేంద్రంలో మొక్కలు నాటిన స్పెషల్ ఆఫీసర్ జైపాల్ సింగ్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా వన మహోత్సవం (తెలంగాణ హరితహారం) లో భాగంగా మంగళవారం బాన్సువాడ గ్రామీణ మండలం తిరుమలపూర్ ఆరోగ్య ఉప కేంద్రం ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ జైపాల్ సింగ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల ,చెట్లను పెంచడం వల్ల వర్షాలు సకాలంలో కురుస్తాయని తెలియజేశారు.విద్యార్థులు ప్రతి మొక్కను దత్తతగా తీసుకొని వాటికి ప్రతిరోజు నీళ్ళు పోస్తూ, వాటి సంరక్షణ చేయాలని సూచించారు.మొక్కలు వాతావరణం కాలుష్యం వాతావరణంలోని కార్బన్ మోనాక్సైడ్,కార్బన్ డయాక్సైడ్, ఇంకా హానికరమైన విషవాయువులను పీల్చుకొని మనకు అందరికీ ఆక్సిజన్ అందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అవినాష్ రెడ్డి ,మాజీ సర్పంచులు జిన్నా రఘురామయ్య, తూప్రాన్ శంకర్ గౌడ్ తో పాటు నాయకులు మజ్జిగ జీవన్ ,ఫీల్డ్ అసిస్టెంట్ లు బసవయ్య ,విటల్, కరోబార్ కృష్ణ, హనుమాన్లు, నాగభూషణం, ఏఎన్ఎం జి. యశోద ,ఆశ వర్కర్లు సుమలత, స్వరూపతో పాటు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




నాగులంచ, రైల్వే కాలనీ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరం రానున్న రోజుల్లో వర్షాకాలంలో సమీపించే వ్యాధులైనటువంటి చికెన్ గున్యా ,డెంగ్యూ, మలేరియా, అతిసారం మొదలైన వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని చింతకాని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరఫున నిర్వహించడం జరిగినది.ఈ శిబిరంలో చిరు వ్యాధులకు 46 మందికి చికిత్స చేసి మందులు ఇవ్వడం జరిగినది అదేవిధంగా గ్రామాలలో ఆరోగ్య విద్య పరిసర పరిశుభ్రంగా ఉంచుకోమని చెప్పనైనది. ఈ కార్యక్రమంలో పల్లె దవఖాన డాక్టర్ వేణుమాధవ్ ,హెల్త్ సూపర్వైజర్స్ వేమిశెట్టి కృష్ణారావు, పండరీబాయి, సుజాత, నర్సమ్మ ఆశలు సుజాత, పెద్ద కవిత, సరస్వతి నాగేంద్ర ,ఉమారాణి పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం బాగుపడాలంటే రాష్ట్రంలో త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ పిలుపునిచ్చారు.మంగళవారం పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ హాల్ లో చెన్నూరు నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, బిజెపి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల కన్నా పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచిన పార్టీ శ్రేణులను పేరు పేరును అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బిజెపి గెలుపుకు కృషి చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పలు సమస్యలు పార్టీ పెద్దల దృష్టికి తీసుకు వెళ్ళగా, వారు తగిన సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్,పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల కన్వీనర్ నగునూరి వెంకటేష్ గౌడ్, చెన్నూరు అసెంబ్లీ అభ్యర్థి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రజినీస్ జైన్, చెన్నూరు కన్వీనర్ అక్కల రమేష్, సీనియర్ నాయకులు రాపర్తి వెంకన్న, నాగేశ్వరరావు, డివి దీక్షితులు, పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి, నాయకులు వేముల అశోక్, రాజ్ కుమార్, శంకర్, పోలింగ్ బూత్ అధ్యక్షులు, మండల ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును అందజేసిన

### మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చిమిరియాల గ్రామంలో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బైరు రామ చంద్రయ్య,కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని మాజీ సర్పంచ్ దోనూరు జయపాల్ రెడ్డి,అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సుర్వి రాజు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని రాజు,కేసాని మల్లయ్య,సుర్వి నరేష్,కేసాని మల్లేష్ యాదవ్,దొల గణేష్,భత్తుల జగ్గయ్య,సుర్వి ముత్యాలు,ఆరుట్ల సాలయ్య,వర్కాల శ్రీకాంత్,పాల్గొన్నారు.

## ఎంపీ సురేష్ షెట్కర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కాసుల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్గా కాసుల బాలరాజ్ నియామక ఉత్తర్వులు రావడంతో ఎంపీ సురేష్ శెట్కార్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజును శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని దానికి నిదర్శనమే కాసుల బాలరాజుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, నగేష్ శెట్కార్, మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారులను మర్యాదపూర్వకంగా కలిసిన కాసుల బాలరాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్గా కాసుల బాలరాజ్ నియామక ఉత్తర్వులు రావడంతో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు కు మహ్మద్ అలీ షబ్బీర్ కు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని దానికి నిదర్శనమే కాసుల బాలరాజుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్,పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటిన స్పెషల్ ఆఫీసర్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా వన మహోత్సవం (తెలంగాణ హరితహారం) కార్యక్రమం ను మంగళవారం బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ ఉన్నత పాఠశాల లో,నిజాంసాగర్ స్పెషల్ ఆఫీసర్ విజయకుమార్ పాఠశాలలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల ,చెట్లను పెంచడం వల్ల వర్షాలు సకాలంలో కురుస్తాయని తెలియజేశారు. విద్యార్థులు ప్రతి మొక్కను దత్తతగా తీసుకొని వాటికి ప్రతిరోజు నీళ్ళు పోస్తూ,వాటి యొక్క సంరక్షణ చేయాలని సూచించారు.మొక్కలు వాతావరణం కాలుష్యం కాకుండా,వాతావరణంలోని కార్బన్ మోనాక్సైడ్,కార్బన్ డయాక్సైడ్,ఇంకా హానికరమైన విషవాయువులను పీల్చుకొని మనకు అందరికీ ఆక్సిజన్ అందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్ ,ఎంపిఓ యాదగిరి,ఏపీఓ శ్రీనివాస, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందల రామచందర్ , టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, బాల్ సింగ్, చంద్రశేఖర్,ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,ఉపాధ్యాయులు,విద్యార్థి,విద్యార్థులు,పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాల వేలానికి వ్యతిరేకంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఏరియా జీఎం కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు మంగళవారం సైతం కొనసాగాయి. రెండవ రోజు మంగళవారం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు యూనియన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటస్వామి, కేంద్ర కమిటీ కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ లు ముఖ్య అతిథులుగా హాజరై, దీక్ష శిబిరాన్ని, దీక్షలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కొంగుబంగారమై ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న సింగరేణిని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత సింగరేణి కార్మికులు, ఈ ప్రాంత ప్రజలు, రాష్ట్ర ప్రజలపై ఉందని పిలుపునిచ్చారు. తల్లి లాంటి సింగరేణిని నమ్ముకుని ప్రత్యక్షంగా కొన్ని వేల మంది సింగరేణి ఉద్యోగులు, పరోక్షంగా కొన్ని లక్షల మంది సామాన్య ప్రజలు బ్రతుకుతున్న విషయం అందరికి తెలిసిందేనని, అలాంటి సింగరేణికి రావాల్సిన బొగ్గు గనులను వేలంపాట ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడితే రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడి, నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడిచిపెట్టి, సింగరేణి పరిధిలోని బొగ్గు క్షేత్రాలను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో మరో సకలజనుల సమ్మెకి రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. నేటి దీక్షలో బెల్లంపల్లి బ్రాంచ్ కి చెందిన యూనియన్ నాయకులు, కార్యకర్తలు సుమారు 100 మంది దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు, మందమర్రి, బెల్లంపల్లి బ్రాంచుల ఇంచార్జ్ చిప్ప నరసయ్య, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, నాయకులు దాసరి తిరుపతి గౌడ్, ఇప్పకాయల లింగయ్య, మంతెన రమేష్, పిట్ కార్యదర్శులు మీనుగు లక్ష్మీనారాయణ, గొల్ల శ్రీనివాస్, డిఆర్ శ్రీధర్, నాయకులు మిట్టపల్లి రమేష్, ఫక్రుల్ హుడా, రాజేందర్, పి సురేష్, శ్రీహరి, బొంకురి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణ వేడుకలు

**బల్కంపేట ఎల్లమ్మ వారి కృపా కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలి...**

**మూడు రోజుల పాటు ఘనంగా ఉత్సవాలు... ఆర్కే రాజు పటేల్,**




టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం మంగళవారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. మూడురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. సోమవారం నాడు ఎల్లమ్మ తల్లి ని పెళ్లికూతురు గా ముస్తాబు చేయడంతో మొదలై మంగళవారం నాడు కల్యాణం, బుదవారం నాడు రదోత్సవంతో ఈ వేడుకలు ముగియనున్నాయి. ఈ కల్యాణ వేడుకను వీక్షించేందుకు హైద్రాబాద్ నలుమూలలనుండే కాకుండా పక్క రాష్ట్రా ల నుండి కూడా భక్తులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిహెచ్ జగన్ గౌడ్, ఆర్కే రాజు పటేల్, రమేష్ గౌడ్, ఎస్.ఆర్.ఎం.టి వెంకటేష్, శివకుమార్ గౌడ్, రాము ముదిరాజ్, కంచి రాజ్ కుమార్, భాగయ తదితరులు పాల్గోన్నారు....

## నిత్యం కార్మికులతోనే ఉంటా కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**డ్రైవర్ గా మసూర్ అస్లాంకు న్యాయం చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్..**



టైమ్స్ ఆఫ్ వార్త,- కూకట్ పల్లి

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారం ఇండస్ట్రీ ఏరియా "ప్రీతం ఆర్ఎంసి రెడ్డి మిక్స్ కంపెనీ" రెడీ మిక్స్ డ్రైవర్ గా మసూర్ అస్లాం డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది...కొన్ని అనివార్య కారణాలవల్ల డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది...రెడీమిక్స్ ఓనర్ డ్రైవర్ కి జనవరి, ఫిబ్రవరి రెండు నెలల, వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవి సింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ కి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన రెడీమిక్స్ ఓనర్స్ దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి జనవరి, ఫిబ్రవరి రెండు నెలల వేత్తనం ఇప్పించడం జరిగింది... డ్రైవర్ మసూర్ అస్లాం మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు....

## సమస్త మానవాళికి భగవత్ గీతే ఆదర్శం

**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**




టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

సమస్త మానవాళికి భగవద్గీతనే ఆదర్శమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఉమామహేశ్వర గుడిలో అయ్యప్ప భక్త బృందం వారు నిర్వహిస్తున్న శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచనము దానికి స్వామి బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ ఇందూర్ నగర ప్రజలకు భగవత్ గీత భోదించడానికి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త పాల్గొన్నారు. ఈనెల మూడు నుంచి 10 వరకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం గీత పారాయణం జరుగుతుందని ప్రతి హిందువు చిన్న, పెద్ద వయస్సుతో నిమిత్తం లేకుండ భగవత్ గీత చదవాలని, వినాలని, వ్యక్తి ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవడం వలన మనస్సు ఉల్లాసంగా ఉంటుందని, మానసిక ప్రశాంతతా దొరుకుతుందని, వేదాలు, ఉపనిషత్తుల సారమే భగవత్ గీత అని, వ్యక్తిలో భక్తి భావాలు పెంపొందించుకోవడం వలన మనిషి ధర్మం వైపు అడుగులు వేస్తారని, సేవ భావాలు పెంపొందుతాయని అన్నారు. ప్రతి మనిషి జీవితం ఒక రణరంగమే అని మనిషి నిరాశ నిస్పృహలకు లోనైనప్పుడు భగవత్ గీత ఒక మార్గాన్ని చూపెడుతుందని ఆనాడు అర్జునికి శ్రీ క్రిష్ణ పరమాత్ముడు చేసిన ఉపదేశామే భగవత్ గీత అని శ్రీ శ్రీ స్వామి బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచనము కార్యక్రమంలో బుధవారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు జరగబోయే రుక్మిణి కళ్యాణం తధానంతరం అన్న ప్రసాదం ఉంటుందని, కావున తామెల్లరు కుటుంబ సమేతంగా స్వామివారి కృపకు పాత్రులు కాగలరని, ఇందూర్ భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# జీవో 10ని రద్దు చేయాలి

**సమ్మె ఒప్పందాలను అమలు చేయాలి**

**ధర్నా చౌక్ వద్ద దీక్షలు ప్రారంభించిన సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్**

**దీక్షలకు సంఘీభావం తెలిపిన రిటైర్డ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు కె. రామ్మోహన్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



అంగన్వాడి ఉద్యోగులను 65 సంవత్సరాల పూర్తయిన వారికి అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తూ ఇంటికి పంపుతూ ఇచ్చిన జీవో 10ని వెంటనే రద్దు చేయాలని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, యూనియన్ జిల్లా కోశాధికారి చంద్రకళ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు నిరువధిక సమ్మె చేయడం జరిగిందని అన్నారు. ఆ సమ్మె సందర్భంగా గత టీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతామని మరియు పెన్షన్ విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. అనంతరం రాష్ట్రంలో ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఐసిడిఎస్ మంత్రి సీతక్కకు, ఉన్నతాధికారులకు పలుమార్లు దృష్టికి తీసుకెళ్లిన సందర్భం ఉందన్నారు. గత ప్రభుత్వం జీవో 10 ఇచ్చి తక్కువ బెనిఫిట్ తో బలవంతంగా రిటైర్మెంట్ చేస్తుంటే వ్యతిరేకించడం జరిగిందని, దానిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా టీచర్లు హెల్పర్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా జీవో 10ని అమలు చేయాలని సర్కులర్ జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఆమె అన్నారు. ఈ జీవో అమలు చేయడం వలన రాష్ట్రవ్యాప్తంగా పదివేల మంది అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తక్కువ బెనిఫిట్ ఇచ్చి అన్యాయంగా తొలగించడానికి వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి, జగదాంబ, అరుణ, లక్ష్మి, రోజి, సునంద, అవ్వ, గంగు, గౌరీ, లక్ష్మీబాయి, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 106 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని రుద్రూరు, వర్ని, చందూరు, మోస్రా మండలాలకు చెందిన 106 కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేసిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .అనంతరం కోటయ్య క్యాంపులోని కేజీబీవీ లో నూతనంగా నిర్మించే అదనపు తరగతి గదుల స్థలాన్ని పరిశీలించి, ఎస్సీ బాలికల వసతి గృహాన్ని సైతం పరిశీలించిన పోచారం. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ,సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆశలను కార్మికులుగా గుర్తుంచి కనీస వేతనం 26000 ఇవ్వాలి మెడికల్ ఆఫీసర్ రమ్య కీ వినతిపత్రం

**మాకు పారితోషకం వద్దు, కనీస వేతనాలు కావాలి...డి.అనిత**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బాలానగర్ పిహెచ్ సి పరిధిలోని యూపీఎస్సి కూకట్పల్లి సెంటర్ లో మెడికల్ ఆఫీసర్ రమ్య కీ వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ సీఐటీయూ అనుబంధ సంఘము సీనియర్ నాయకురాలు సబియా ,డి.అనిత లు మాట్లాడుతూ ఆశ వర్కర్ లను కార్మికులు గా గుర్తించాలి మాకు పారితోషకం వద్దు, కనీస వేతనాలు కావాలని అన్నారు అదేవిధంగా రీటర్మెంట్ బెనిఫిట్ కల్పించాలి ఇఎస్ఐ , పీఏఫ్ సౌకర్యాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు జులై10న జరిగే కార్మికుల డిమాండ్ డే ను జయప్రదం చెయ్యాలని ఆశ కార్మికుల ను కోరారు ఈ కార్యక్రమంలో హేమీమ, రమ, మంజుల,అఖిల ఆశ,పద్మ, స్వర్ణ ,సోమలత, తదితరులు పాల్గొన్నారు...

# దండి వెంకట్ పై పెట్టిన తప్పుడు కేసుపై హైకోర్టు ఆశ్రయిస్తాం




**అవసరమైతే పరువు నష్టం కేసు వేయడానికి న్యాయ నిపుణులను సంప్రదిస్తాం**

**బహుజ లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మార్క్సిజం - అంబేద్కరిజం ఆలోచన సైద్ధాంతిక నిబద్ధతతో నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న సామాజిక విప్లవ కవి, రచయిత దండి వెంకట్ పై పెట్టిన తప్పుడు కేసుపై విచారణ జరిపిన కేసు ఎత్తివేయాలని పోలీస్ ఉన్నతాధికారులకు బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బన లత విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కుటుంబ సమస్యలు చెప్పుకోవడానికి జూన్ 27న మధ్యాహ్నం రెండు గంటల నుంచి సుభాష్ నగర్ ప్రాంతానికి చెందిన టైలర్ వృత్తిని కొనసాగిస్తున్న ఒక మహిళా లక్ష్మీ, బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ కు పోన్ చేయడంతో సాయంత్రం 7 గంటలకు నేను బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత వస్తామని చెప్పడ జరిగిందన్నారు. ఆరు గంటల ముప్పై నిముషాల వరకు గిరిరాజ్ కాలేజ్ ప్రాంతంలో ఇండ్ల స్థలాల పోరాట సమావేశంలో పాల్గొని సుభాష్ నగర్ లోగల లక్ష్మి ఇంటికి బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పది నిమిషాలు ముందు,సబ్బని లత పది నిమిషాలు ఆలస్యంగా రావడం జరిగిందని తెలిపారు. ఈ లోపు అక్కడ ఒకటవ టౌన్ సిఐ, 3వ టౌన్ ఎస్ఐ రావడం.. దండి వెంకట్ ను వన్ టౌన్ కు తీసుకు పోవడం, 41ఎ నోటీస్ ఇచ్చి ఇంటికి పంపడంలో ఆంతర్యం ఏమిటో పోలీస్ ఉన్నతాధికారులు ఆలోచించించాలని సబ్బని లత విజ్ఞప్తి చేశారు. ప్రజా ఉద్యమ జీవితంలో ఉన్న నాయకులు ప్రజలు పిలిస్తే నేరుగా వారి ఇంటి వెళ్లి సమస్యలు తెలుసుకోని పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంటుందని, వారు ఎవరు ఎలాంటి వారు అనే విషయాన్ని ప్రజా నాయకులకు కొన్ని సార్లు పరిశీలించే అవకాశం ఉండదన్నారు సబ్బని లత.పోలీసులు చేసే హడావిడికి అనుమానం వచ్చి దండి వెంకట్ నాలుగు సార్లు ఏసిపి కి ఫోన్ చేసి జరిగిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారని లత వెల్లడించారు. ఏసిపి ఫోన్ లో మాట్లాడుతూ నాకు విషయం తెలియదు కాని స్థానిక ఎస్ఐ, సిఐ లకు చెపుతానని చెప్పిటికి ఎలాంటి విచారణ లేకుండానే పోలీస్ కేసు నమోదు చేయడం 37 సంవత్సరాల సామాజిక విప్లవ పోరాట జీవితంలో కాని, తమ 28 సంవత్సరాల వైవాహిక జీవితంలో కాని దండి వెంకట్ అనైతిక చర్యలకు పాల్పడిన ఏ ఒక్క ఘటనలేదని సబ్బని లత పేర్కొన్నారు. ఈవిధంగా అనైతిక చర్యలకు పాల్పడినట్లుగా ప్రచారం చేయడం వల్ల దండి వెంకట్ ఆత్మస్థైర్యం దెబ్బ తింటుందని ఎవరైనా భ్రమపడితే వారి మూర[illegible]త్వమే అవుతుందని సబ్బని లత పేర్కొన్నారు.ఒకవైపు లక్ష్మి అనే మహిళ తాము ఒక పోలిస్ కేసు విషయంలో మాట్లాడాలని దండి వెంకట్ కు ఫోన్ చేశామని చెపుతున్నా పోలీసులు తాము ముందుగా అనుకున్న విధంగానే తమ పని తాము చేశారని లత ఆరోపించారు.ఈ మొత్తం తతంగమంతా తాను తన కొడుకు తమ పార్టీ ప్రజా సంఘాల కార్యకర్తల ముందే జరిగిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దండి వెంకట్, సబ్బని లతలపై ఇదే విధంగా నాగారం వడ్డెర కార్మికులకు కూలీ డబ్బులు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తే దండి వెంకట్ నిలదీసి నందుకు ఎస్సీ, ఎస్టీ తప్పుడు అట్రాసిటీ కేసు నమోదు చేశారని, తనపై దండి వెంకట్ పెట్టిన తప్పుడు అట్రాసిటీ కేసులను గౌరవ న్యాయస్థానం కొట్టివేసిందని సబ్బనిలత ఈసందర్భంగా వివరించారు.బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పై పెట్టిన తప్పుడు కేసుపై హైకోర్టు ఆశ్రయిస్తామని, అవసరమైతే పరువు నష్టం కేసు వేయడానికి న్యాయ నిపుణులను సంప్రదిస్తామని సబ్బని లత వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి నగర నాయకులు తిట్టె రాజు, బిఎల్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బిఎల్ టి యు నాయకులు జి. యాదయ్య, మోహన్ గౌడ్, కె.సహాదేవ్, అన్నావుసాతే మాదిగ, జిల్లా,నగర నాయకులు సాయి కాంబ్లే,గంగాధర్ గాయకవ్వాడ్, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి, జిల్లా ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, బహుజన శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఆశబాయి,నగర నాయకులు జీజాబాయి,సుశీల బాయ పాల్గొన్నారు.


TIMES OF VARTHA (10-07-24)FF_times of varha main (13-2).qxd 7/10/2024 6:06 AM Page 6



# రెచ్చిపోతున్న శునకాలు.. గాయాలపాలవుతున్న జనాలు..

## కుక్కల దాడిలో వ్యక్తికి తీవ్రగాయాలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





వీధి కుక్కల దాడిలో రోజుకు ఎక్కడో ఓచోట ఎవరో ఒకరు బలవుతూనే ఉన్నారు.తీవ్రంగా గాయాల పాలవుతున్నారు. గ్రామాల్లో,పట్టణాల్లో అనే తేడా లేకుండా వీధి కుక్కలు జనాలపై దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. తాజాగా ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో మంగళవారం ఉదయం ఆలూరు లక్ష్మణ్ అనే వ్యక్తిపై విచక్షణ రహితంగా వీధి కుక్క దాడి చేయడంతో లక్ష్మణ్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. తీవ్రంగా రక్తస్రావం అవుతుండడం గమనించిన స్థానికులు,కుటుంబీకులు హుటాహుటిన లక్ష్మణ్ ని చికిత్స కోసం ఎడపల్లి లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. గత కొన్ని నెలలుగా కుక్కల సైర్య విహారం చేస్తున్నా యని పట్టించుకోవడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సోమవారం సైతం కుక్కల దాడిలో గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రికి తరలిం చాల్సిన పరిస్థితి నెలకొందని, గ్రామంలో పాలన వ్యవస్థ అనేది అస్తవ్యస్తంగా తయారైందని ఈకుక్కల దాడుల విషయం పలుమార్లు పంచాయతీ అధికారులకు, ప్రజాప్రతినిధుల వద్దకు ప్రస్తావనకు తీసుకువెళ్లినా ఎలాంటి చర్యలు లేవని దీని మూలంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. గ్రామ పంచాయతీ అధికారులు వివిధ కారణాలు చెబుతూ తప్పించు కుంటున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కుక్కల బెడద ఈ ఒక్క గ్రామనిదే కాదని మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొందని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఇకనైనా జిల్లా,మండల స్థాయి అధికారులు స్పందించి కుక్కల బెడదకు ఓ పరిష్కారం చేయాలని గ్రామస్తులను కుక్కల దాడుల నుండి కాపాడాలని కోరుతున్నారు.

## మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సమ్మక్క సారక్కల పోరాట వారసురాలు.. ప్రజాసేవను దైవసేవగా భావిస్తూ అనుక్షణం ఆపన్నులకు అండగా ఉండే ఆదర్శ నేత..అడవిబిడ్డల ఆత్మీయనేస్తం.. ములుగు ప్రజల ఆశాదీపం, పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క కి శాలువా తో సత్కరించి పూల భోకేతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్కనాగరాజు,అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం గ్రేటర్ కార్యదర్శులు సదామహేష్, జక్కుల అశోక్, శ్రీనివాస్ తదితరులు

## రోడ్డు ప్రమాదంలో రావినూతల మాజీ ఉప సర్పంచ్ మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





మండల పరిధిలోని రావినూతల గ్రామంలో సోమవారం లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రావినూతల గ్రామ మాజీ ఉపసర్పంచ్ బోయినపల్లి కొండలు(45) ఉదయం7గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై తమ పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న కాంక్రీట్ కలిపే ఐజాక్ వాహనం మరొక వాహనాన్ని తప్పించబోయి ద్విచక్ర వాహనంపై వస్తున్న బోయినపల్లి కొండాను ఢీకొట్టడంతో, ఐజాక్ వాహనం కిందపడి మృతి చెందడం జరిగినది. బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహాన్ని శివ పరీక్ష నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మండలంలోని పలువురు రాజకీయ నాయకులు బోయినపల్లి కొండా మృతిపట్ల సంతాపం తెలియజేశారు. పోస్టుమార్టం అనంతరం గ్రామంలో అంతిమయాత్ర నిర్వహించారు

## పలు సమస్యలపై మంత్రి పొంగులేటిని కలిసిన భాగం నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని గోవిందాపురం (ఏ)గ్రామానికీ చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు మంగళవారం రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.గ్రామంలో రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.అలాగే పెండింగ్లో ఉన్న పట్టాదార్ పాస్ పుస్తకాలు వెంటనే రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## అమ్మపేరుతో మొక్క నాటిన బీజేపీ మండలాధ్యక్షుడు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి పక్షోత్సవాల్లో భాగంగా రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా, మండల, పోలింగ్ బూత్ నాయకులు అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని బీజేపీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యక్రమ ఇంచార్జి యెండల లక్ష్మీ నారాయణ పిలుపు మేరకు మంగళవారం నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఏముల నవీన్ తన తల్లితో కలిసి ఒక మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ యెండల లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు ప్రతి బిజెపి కార్యకర్త అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని కోరారు. బూత్ స్థాయి నుండి రాష్ట్ర నాయకుల వరకు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ఒక మొక్క నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బస్టాండ్‌లో మరుగుదొడ్డి లేక మనోవేదనలో మహాలక్ష్మిలు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని కలకోట బస్ స్టేషన్ ప్రాంగణంలో పబ్లిక్ టాయిలెట్స్ వాడుకలో లేకపోవటం వలన మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, చాలామంది మధ్యవయస్కులు షుగర్ వ్యాధి ఉన్నవారు మనో వేదన చెందుతున్నారు, కొన్నేళ్లక్రితం విషయాన్ని గ్రహించిన గ్రామపెద్ద సాల్మన్ అభ్యర్థన మేరకు అప్పటి మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ నూనె వెంకటేశ్వర్లు సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించిన మరుగుదొడ్డి నేడు నిరూపయోగముగా మారడంతో మహిళల ఆత్మగౌరవానికి భంగం కలుగుతుంది,గతంలో పంచాయతీల పరిపాలనలో మరుగుదొడ్డి ని శుభ్రపరిచినప్పటికీ ఆకతాయిల మితిమీరిన చాష్టలతో మరుగుదొడ్లు మహిళలు వాడలేని విధంగా నిరుపయోగంగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది, దీంతో కలకోట బస్ స్టేషన్ ఐదు గ్రామాలకు కూడలి కావడంతో మహిళా ప్రయాణికుల తాకిడి బాగా పెరిగిందని చెప్పాలి. ఈ నేపథ్యంలో బస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్మించిన మరుగుదొడ్డి నిరుపయోగంగా మారడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణీకుల సౌకర్యార్థమై మరుగుదొడ్డిపై దృష్టి సారించి నిరుపయోగముగా ఉన్న మరుగుదొడ్డి కి నీటి సంపును చుట్టూ కంచెను ఏర్పాటు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## జీతాలు చెల్లించాలని అలీసాగర్ లిఫ్ట్ ఉద్యోగుల నిరసన




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

అలీసాగర్ లిఫ్ట్, గుత్ప ఇరిగేషన్ లోని స్టేజ్ 2పంప్ హౌస్ వద్ద పనిచేస్తున్న కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో 80మంది కార్మికులు పంప్ హౌస్ గేటు ముందు ధర్నా చేపట్టి నిరసనకు దిగారు.లిఫ్ట్ ఇరిగేషన్ లోని పంప్ హౌస్ వద్ద పనిచేస్తున్న కార్మికులను ఇటు కాంట్రాక్టర్లు గానీ అటు ప్రభుత్వం గాని పట్టించుకోవడం లేదని బకాయి జీతాల చెల్లింపుతో పాటు జీతాల పెంపు గురించి తాము గేటు ముందు నిరసనకు దిగడం జరిగిందని వారు పేర్కొన్నారు. బకాయి వేతనాలు చెల్లించకుండా కాంట్రాక్టర్ల నిర్లక్ష్య వైఖరికి గత నాలుగు నెలల నుండి కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారని, గత నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు ఇంట్లో నిత్యవసర అవసరాలు కూడా ఇబ్బంది పడడంతో పాటు కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. గత మూడు సంవత్సరాల నుంచి ఇదే విధంగా నాలుగు నెలలకొకసారి జీతాలు ఇవ్వడంతో కార్మికులు చాలా అవస్థ పడుతున్నారని పేర్కొన్నారు.గత మూడు సంవత్సరాలుగా పీఎఫ్, ఈఎస్ఐ సైతం కట్టడం లేదని వాపోయారు. అధికారులు, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియుజిల్లా అధ్యక్షులు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి మహిపాల్, ఉపాధ్యక్షులు గణేష్, సీతారాం, కోశాధికారి ప్రవీణ్, సహాయ కార్యదర్శులు కార్తీక్, బుచ్చన్న, సెక్రటరీ సందీప్, సలహాదారులు నరేష్, రవి, అజయ్, కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## రామానుజ జీయర్ స్వామిని కలిసిన రఘునాధపురం దేవస్థానం అర్చక స్వాములు

టైమ్స్ ఆఫ్ వార్త - రాజాపేట



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాధపురం కోరికలు తీర్చే శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం అర్చక స్వాములు షాయి కిరణ ఆచార్యుల గురువర్యులు త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారు మంగళవారం పంచనారసింహ క్షేత్రాలలో ఒకటైన వాడపల్లి లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి వచ్చేస్తున్న శుభ సందర్భంలో స్వామి వారిని పూర్ణకుంభంతో స్వాగతం పలికేందుకు మంగళవారం షాయి కిరణ ఆచార్యులు వాడపల్లికి వెళ్లడం జరిగింది వాడపల్లి పంచ నరసింహ క్షేత్రంలో త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారికి పూర్ణకుంభంతో వేద మంత్రోచ్చారణతో ఆలయంలోకి ఘనం గా స్వాగతం పలికి స్వామివారి మంగళ శాసనాలు తీసుకోవడం జరిగింది ఈ సందర్భంగా షాయి కిరణ ఆచార్యులు మాట్లాడుతూ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి వద్ద వేద విద్య అభ్యాసం నేర్చుకోవడం జరిగిందని తెలిపారు వాడపల్లి దేవస్థానం పిలుపు మేరకు ఇక్కడకు వచ్చి స్వామి వారిని పూర్ణకుంభంతో స్వాగతం పలకడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా స్వామివారిని మా గురువర్యులను కలిసి వారి మంగళ శాసనాలు తీసుకున్నందుకు చాలా ఆనందంగా సంతోషంగా ఉందని తెలిపారు

## పంచాయతీ రాజ్ కమిషనరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

### వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియ బీకు

టైమ్స్ఆఫ్ వార్త-తొర్రూరు:




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది సిబ్బందికి వేతన బకాయితోపాటు కార్మిక సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పాడియ బీకు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించడానికి చిత్తశుద్ధి చూపటం లేదని దానికి నిరసనగా ఈ నెల 11న రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యాలయాన్ని ముట్టడి చేయనున్నామని తెలిపారు. మంగళవారం మండలంలోని వెలికట్టె గ్రామపంచాయతీ ఆవర ణలో చలో హైదరాబాద్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీకు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందిపై సవతి తల్లి ప్రేమ చూపుతోందని, ఫలితంగా పది నెలల నుండి వేతనాలు అందడం లేదన్నారు. వేతనాల కోసం గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు ఎన్ని నిర్వహించిన అధికారులు చేతులెత్తడంతో కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడికి సిద్ధమైనామని అన్నారు. ఒకటో తారీకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా ఎందుకు గుర్తించడం లేదని అన్నారు. సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన తీర్పును ఉల్లంఘిస్తూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన విధంగా పంచాయతీ కార్మికులకు వేతనాలు ఎందుకు ఇవ్వటం లేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వేతనాలు ఇవ్వకపోతే, సమస్యల పరిష్కరించకపోతే వర్షాకాలం సీజన్లో సైతం వెనకాడమని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల యూనియన్ అధ్యక్షులు గుండాల సోమ నరసయ్య, ప్రధాన కార్యదర్శి ప్రమోద్, రాము, వెంకటయ్య, మల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో సమ్మెబాట పట్టిన జిపి కార్మికులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



గ్రామ పంచాయతీ సిబ్బంది కి గత 6నెలల పెండింగ్ లో వున్న జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎడపల్లి మండల కేంద్రంలో మంగళవారం సిఐటియు ఆద్వర్యంలో పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టారు.ఈ మేరకు కార్మికులు జేఏసీ శిబిరంలో నిరవదిక సమ్మె చేపట్టారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...6నెలల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని, గ్రామ పంచాయతీ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు.1వ పిఆర్సిలో నిర్ణయించిన 30శాతం వేతనాలు గ్రామ పంచాయతీ సిబ్బందికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2వ పిఆర్సి పరిధిలోకి గ్రామ పంచాయితీ సిబ్బందిని తీసుకురావాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించి పర్మినెంట్ చేయాలని కోరారు.జీవో నెం.51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత కేటగిరీలన్నింటినీ యధావిధిగా కొనసాగించడమే కాకుండా విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలని కోరారు.దీని అమలు పోస్టాఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలని ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని రూ.5 లక్షలకు పెంచి పిఎఫ్ ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ వంటి సౌకర్యాలు కల్పించడమే కాకుండా గ్రామ పంచాయితీ సిబ్బంది అందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు రూ.20వేలు ఆర్థిక సహాయం అందించాలని తదితర డిమాండ్లు చేస్తూ సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి తమ నాయకులతో చర్చలు జరిపే వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకుడు జంగం గంగాదర్ , పంచాయతి కార్మికులు ప్రతాప్,కుమార్,ఎల్లయ్య, స్వామి,ఆసిఫ్,రమేష్,గంగారాం, నాగరాజు,రాజమణి, లక్ష్మి, చిన్నమ్మ, బుదేవి, బుమవ్వ,గంగామణి, సులోచన, అనిత నాగమణి,రాధా, కారోబార్లు,తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి మండలంలో ఘనంగా సీత్లా పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



బంజారాల అరాధ్య దైవం సీత్లా పండుగను తిరుమలగిరి మండలంలోని వివిధ గిరిజన తండాల్లో మంగళవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనులు ఆరాధ్య దైవంగా భావించే సిత్లా దేవతకు మొక్కులు చెల్లించి తాము నమ్ముకున్న గోవులకు పూజలు చేసి ఈ సంవత్సరం వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరారు. ఈ సందర్భంగా తిరుమలగిరి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమ్మిలాల్, రాములు నాయక్, మోహన్ నాయక్, కిస్టు నాయక్, రవి నాయక్, గిరిజన సోదరులకు సోదరిమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపాలిటీలో 9వ వార్డు ఈదలుపర్రె తండా లో గిరిజన మహిళలు సంప్రదాయంగా వారి యొక్క వేషధారణ దుస్తులుతో వారి నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్య వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు భూక్యా పరదేశ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రమాలో ఉన్న 40లక్షల మంది గిరిజన ప్రజలు జరుప్పుకొనే గొప్ప పండుగా కావున ఇట్టి పండుగా రోజన సెలవు దినంగా పర్కటించాలని రాష్ట్ర ప్రభుత్వంనీ కోరారు. ఈ కార్యక్రమం లో తిరుమలగిరి లంబాడి ఐక్య వేదిక అధ్యక్షులు జహీందర్ నాయక్ మరియు గణేష్ నాయక్ భోజ్య నాయక్ మాత్రు నాయక్ , వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిలో నిమగ్నమైన జనార్ధన్



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

ఈ మధ్యకాలంలో ఎప్పుడు రాజకీయాల్లో బిజీగా ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో కాంగ్రెస్ పార్టీలో చేరి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి విజయం సాధించడంలో ముఖ్యపాత్ర వహించిన తిరుమలగిరి మాజీ వైస్ ఎంపీపీ జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్. ఆనాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ఎమ్మెల్యే అడుగుజాడల్లో పయనిస్తూ ముఖ్య అనుచరునిగా పేరొందిన సుంకర జనార్ధన్ మంగళవారం నాడు రాయపర్తి మండలంలోని ఓ గ్రామంలోఉన్న తన వ్యవసాయ క్షేత్రంలో నారువేస్తూ కనిపించారు. రాయపర్తి మండలంలోని మైలారం గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ కేంద్రంలోకూలీలతో మమేకమై వారికి వరి నారును చేరవేస్తూ వ్యవసాయ పనిలో నీ మగ్నమై ఉన్నారు. ఎంత ఉన్నా ఎంత ఎత్తు ఎదిగిన తన పనే ముఖ్యమని వ్యవసాయ పనుల్లో నిమగ్న కావడంతో చర్చనీయాంశంగా మారింది.

## పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గం ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తుంగతుర్తి నియోజకవర్గంలో ఫాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య నగర్ క్రీస్తు సంఘ ప్రార్థనా మందిరంలో మందుల బాబురావు విపి డానియల్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కంప్లీట్ చైర్మన్ గా పరం జ్యోతి, ఉపాధ్యక్షులుగా బి సుధీర్, ప్రధాన కార్యదర్శిగా గాజుల రమేష్, కన్వీనర్ గా ఆశీర్వాదం, ఎలక్షన్ కమిటీ చైర్మన్గా స్వామి దాసు, గౌరవ సలహాదారులుగా అనోకు, పురుషోత్తం, సీమోను, జయరాజు తోపాటు తొమ్మిది మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## సంత వేలం పాట 19 కి వాయిదా




టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ప్రతి బుధవారం నాడు నిర్వహించే సంత వేలంపాటలో ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం వేలంపాట రానందున ఈనెల 19 వరకు వాయిదా వేశామని మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి తెలిపారు.మున్సిపల్ చైర్పర్సన్ చాగంటి అనసూయ రాములు అధ్యక్షతన జరిగిన సంత వేలంపాటలో కాంట్రాక్టర్లు ప్రభుత్వ నిర్ణయం ప్రకారం వేలంపాట పాడనందున 19 కి వాయిదా వేశామని తెలిపారు. వేలంపాటలో పాల్గొనే కాంట్రాక్టర్లు 18 వ తేదీ సాయంత్రం వరకు డీడీలు మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ,కౌన్సిలర్లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మైనార్టీ ముస్లిం అభ్యర్థికి క్యాబినెట్‌లో దక్కని చోటు

**జనాభా ప్రాతిపదికన 18.5% ముస్లింల ఓట్లు ఉన్న.. మంత్రివర్గం, నామినేటెడ్ పోస్టుల కేటాయింపులలో ఆన్యాయం?**

**రిజర్వేషన్ల పుణ్యమా ఎస్సీలకు 19 ఎమ్మెల్యే సీట్లు, ఎస్టీలకు 12 సీట్లు.**

**పార్లమెంట్ ఎన్నికల్లో 3 ఎస్సీలకు, 2 ఎస్టీలకు సీట్లు**

**ఓటమిపాలయ్యే స్థానాలలో ముస్లిం అభ్యర్థులకు ఎమ్మెల్యే ఎంపీ సీట్ల కేటాయింపులా?**

**ప్రాధాన్యత లేని మైనార్టీ ముస్లింలకు తెలంగాణ ఫుడ్స్ చైర్మన్,పత్రికలు కొనుగోలుకు నిధులు లేని గ్రంథాలయాల చైర్మన్, నిధులు లేని మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవులా?**

**బలమైన సంస్థల చైర్మన్ పదవులు వారి వారి అనుచర గణానికా?**

**రాహుల్ మాటపై కాంగ్రెస్‌కి ఏకపక్షంగా ఓట్లు వేస్తే ముస్లింలకు శూన్య హస్తమా?**

**రాష్ట్ర మైనార్టీ నాయకుల ఆవేదన**

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి



తెలంగాణ కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర నాయకులు రఫీ దిన్ గౌరీ



గాంధీ గోబల్ ఫ్యామిలీ, కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర నాయకులు, టస్మా రాష్ట్ర కార్యదర్శి సలావుద్దీన్

దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నాటి నుండి మైనార్టీ ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసే సాధనాలుగా మిగిలిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల ఓటు బ్యాంకు గణనీయంగా ఉన్న పదవుల పందారంలో బోర్ల బొక్కల పరిస్థితి. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజక వర్గాలలో 40 శాతం సీట్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకునే మెజార్టీ ఓటు బ్యాంకు ముస్లిం మైనార్టీలు కలిగి ఉన్నారన్న విషయం అయా ప్రభుత్వాలు నియమించిన కమిటీలు స్పష్టం చేసిన విషయం అధిష్టానానికి తెలిసిందే. రాష్ట్రాల్లోని ఎస్సి, ఎస్టీల కన్నా కొద్ది శాతం ఓటు బ్యాంకు ముస్లిం మైనార్టీలు మిన్నగా ఉన్న వారికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల పుణ్యమా అంటూ రాష్ట్రంలో మొత్తం 119 అసెంబ్లీ స్థానాలలో ఎస్సీలకు 19 సీట్లు, ఎస్టీలకు 12 సీట్లు, పార్లమెంటు ఎన్నికల్లో 17 సీట్ల గాను 3 సీట్లు ఎస్ సి,2 సీట్లు ఎస్టి వర్గాలకు కేటాయించి అభ్యర్థులు నిలబెట్టి గెలిపించుకునే బాధ్యత అగ్రవర్ణాలు తీసుకుంటుంన్నా, మైనార్టీలందరూ ఏకపక్షంగా ఓట్లు వేసి వారిని గెలిపించుకుంటున్న విషయం పార్టీ అధిష్టానానికి తెలిసిందే. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీల స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు బీసీ కమిషన్ ఏర్పాటు చేసింది. ఆ కమిటీ వెల్లడించిన నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని మైనార్టీ ముస్లింలు రాజకీయంగా, ఆర్థికంగా దళితులు కన్నా వెనుకబడి ఉన్నారన్నారని నివేదిక సమర్పించి చరిత్ర సృష్టించింది. అంతేగాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వాని మట్టికరిపించేందుకు వైఎస్ఆర్ చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పది శాతం మైనార్టీ ముస్లింలకు రాజకీయంగా సీట్ల కేటాయింపు చేస్తూ రిజర్వేషన్లను ప్రకటిస్తామని నాడు వైఎస్ఆర్ ఇచ్చిన హామీ నేటికీ అందని ద్రాక్ష పండుగా మైనార్టీ ముస్లింలకు మిగిలిపోయింది. దామాషా ప్రాతిపదికన ముస్లిం మైనార్టీలకు రాజకీయ రిజర్వేషన్లు లేకుంన్నా, సామాజిక న్యాయంతో పాటు రాజకీయంగా వైయస్సార్ 10% కన్నా నేను 12 శాతం రిజర్వేషన్ కల్పించి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చిన కెసిఆర్ అధికారంలోకి వచ్చిన అనంతరం రాజకీయాలలో ముస్లింల ప్రాబల్యాన్ని క్రమేపి తగ్గిస్తూ చేపట్టిన చర్యలను గుర్తు చేస్తుంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే సూత్రాలను పాటిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రేవంత్ ప్రభుత్వంలో మైనార్టీ అభ్యర్థుల ప్రాతినిధ్యంలేని మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకోని చరిత్ర సృష్టించాలని చూస్తున్నట్లు మైనార్టీలు భావిస్తున్నారు. దేశ పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ మహా నాయకుడు, ముస్లిం మైనార్టీల ఆశాజ్యోతి రాహుల్ గాంధీకి ఈ మేరకు ఫిర్యాదు చేస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మొహమ్మద్ రఫీయుద్దీన్ గౌరి, గాంధీ గ్లోబల్ మైనార్టీ ఫ్యామిలీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, తస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సలావుద్దీన్, తెలంగాణ మైనార్టీ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షానోర్ బాబా ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. నాటి దేశ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ మైనార్టీలకు "మదర్ ఆఫ్ మైనారిటీ"గా వ్యవహరించిన విషయం గుర్తు చేస్తున్నారు. రాహుల్ గాంధీ దేశ చరిత్రలో ప్ర ప్రథంగా కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన పాదయాత్రలలో రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం మహా యజ్ఞానికి ముస్లిం మైనార్టీల సంపూర్ణ మద్దతు అవసరమని, ప్రకటిస్తూ నాఫ్రత్ కే బజార్ మే మొహబత్ కి దూకాన్ డర్ మత్ ఆగే భాడో అనే నినాదంతో చేపట్టిన పాదయాత్రలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీల ఫలితంగా ఇటీవల జరిగిన లోకసభ ఎన్నికల్లో, శాసనసభ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు గంపగుత్తాగా ఓట్లు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన విషయం తెలిసిందేనని వారు గుర్తుచేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యే అవకాశం ఉన్న నాంపల్లి, జూబ్లీహిల్స్, మలక్ పేట్, నిజామా బాద్ అర్బన్ వంటి అసెంబ్లీ నియోజకవర్గాలలో ముస్లిం అభ్యర్థులకు సీట్లు కేటాయించి వారు ఎటువంటి పరిస్థితుల్లో ఓటమిపాలైన విషయం కాంగ్రెస్ పార్టీ అధిష్టానా పార్టీ అధి అధిష్టానానికి తెలిసిందే. కామారెడ్డి స్థానంలో బలమైన ముస్లిం అభ్యర్థి ఉన్నప్పటికీ అతనికి నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గాల్లో బలమైన బిజెపి అభ్యర్థిపై పోటీ చేయించడంతో ఓటమిపాలయ్యారు. మిగతా స్థానాలలో ఎంఎం అభ్యర్థులపై పోటీ చేయించడంతో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అభ్యర్థులు శూన్య హస్తాల పాలయ్యారు. అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో మైనార్టీలు రాహుల్ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడమే గాక తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అనుకూల విధానాలు అవలంభించిన టిఆర్ఎస్ కు కూడా తమ ఓటు బ్యాంకుతో పాఠం చెప్పిన విషయం తెలిసిందేనని వారు గుర్తుచేస్తున్నారు. పార్లమెం ట్ ఎన్నికల్లో రాష్ట్రంలోనే కాక దేశవ్యా ప్తంగా ముస్లిం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపడంతో చారిత్రాత్మక విజయాలను సాధించింది. అదేవిధం గా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ లో ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంది. ఇటువంటి పరిస్థితులలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గంలో మైనార్టీ లకు ఎటువంటి స్థానం కల్పించకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇదే విషయాలను క్రుడీకరిస్తూ భవిష్యత్తు భారత్ కాంగ్రెస్ పార్టీ ఆశాజ్యోతి, పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి రాష్ట్రంలో మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ ఫిర్యాదు చేయనున్నట్లు వారు వెల్లడించారు. ఇప్పటికైనా మంత్రివర్గ విస్తరణలో నామినేట్ పోస్టులలో, దామాషా ప్రాతిపదికన ప్రాధాన్యత కల్పించాలని, కెసిఆర్ ప్రభుత్వ క్యాబినెట్ లో ముస్లిమ్ మైనార్టీ అభ్యర్థికి ఎమ్మెల్సీ స్థానం ఇచ్చి హెూమ్ మంత్రి పదవి ఇచ్చినా విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వాలు పవిత్ర రంజాన్ ఉపవాసాల మాసంలో ఉపవాసాలు ఉన్న ముస్లింలతో టోపీలు పెట్టుకుని ప్రార్థన చేస్తూ "మీరు బిర్యాని తింటూ ఉండండి ప్రతి ఎన్నికల్లో మాకు ఓట్లు వేసి గెలిపిస్తూ ఉండండి" అంటూ దీవిస్తూ రాజకీయంగా లబ్ధి పొందుతున్నారు కానీ సుమారు 19% ఓటు బ్యాంకు కలిగి ఉన్న ముస్లిం మైనార్టీలకు మాత్రం ప్రభుత్వ క్యాబినెట్లో గాని నామినేట్ పోస్టులలో గాని, రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు చేపట్టడంలో విఫలమవుతున్నారు. అదే తమతో సమానంగా కలిగి ఉన్న ఓటు బ్యాంకు ఆధారంగా ఎస్సీ ఎస్టీలకు కేటాయిస్తున్నట్లు స్థానాలు ముస్లిం మైనార్టీలకు కల్పించడంలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ప్రకటించిన నామినేట్ పోస్టులలో జున్ జునా లాంటి ప్రాధాన్యత లేని తెలంగాణలో పండిన పండ్లు కొనుగోలు చేసేందుకు నిధులు లేని తెలంగాణ ఫుడ్స్, పేపర్ల కొనుగోలుకు నిధులు లేని గ్రంధాలయాల చైర్మన్, నిధులు విధులు లేని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్లు గా మైనార్టీ అభ్యర్థులకు కేటాయిస్తూ, ఆర్థికంగా బలమైన కార్పొరేషన్లు వారి అనుచరగణానికి ఇవ్వటంలోనే అంతర్గతం గా ముస్లిం మైనార్టీల పట్లఉన్న వివక్షత స్పష్టంగా కనిపిస్తుం దని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముస్లిం మైనార్టీకి ఎమ్మెల్సీ స్థానం కల్పించి మంత్రివర్గంలో చోటు కల్పించాలని లేనిచో రాహుల్ గాంధీకి పంపిన విన్నపంలో సవివరంగా పేర్కొనబోనున్నామని తెలిపారు.

## 14 ఉత్పత్తుల అమ్మకాలు నిలిపివేశాం: పతంజలి

న్యూఢిల్లీ: ఉత్తరాఖండ్ రాష్ట్ర లైసెన్సింగ్ శాఖ తయారీ లైసెన్సులు సస్పెండ్ చేసిన 14 ఉత్పత్తుల అమ్మకాలను నిలిపివేసినట్లు పతంజలి ఆయుర్వేద కంపెనీ మంగళవారం సుప్రీంకోర్టుకు తెలియచేసింది. ఈ ఉత్పత్తులను ఉపసంహరించాలని 5,606 ఫ్రాంచైస్ స్టోర్లకు ఆదేశాలు జారీచేసినట్లు జస్టిస్ హిమా కోహ్లి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనానికి పతంజలి ఆయుర్వేద కంపెనీ వివరించింది. ఈ 14 ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపార ప్రకటనలను అన్ని రూపాలలో ఉపసంహరించాలని కూడా మీడియా సంస్థలను ఆదేశించినట్లు కంపెనీ విన్నవించింది. ఈ 14 ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపార ప్రకటనలను ఉపసంహరించడానికి మీడియా సంస్థలు అంగీకరిస్తూ వాటిని ఉపసంహరించాయా వంటి వివరాలతో రెండు వారాలలో ఒకఅ ఫిడవిట్‌ను సమర్పించాలని పతంజలి ఆయుర్వేద కంపెనీని కోర్టు ఆదేశిస్తూ కేసు తదుపరి విచారణను జులై 30వ తేదీకి వాయిదా వేసింది. కొవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియను, నవీన వైద్య విధానాలను కించపరుస్తూ పతంజలి ఆయుర్వేద కంపెనీ చేస్తున్న ప్రచారానికి వ్యతిరేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. పతంజలి ఆయుర్వేద లమిటెడ్, దివ్య ఫార్మసీకి చెందిన 14 ఉత్పత్తుల తయారీ లైసెన్సులను సస్పెండ్ చేసినట్లు ఉత్తరాఖండ్ స్టేట్ లైసెన్సింగ్ అథారిటీ గతంలోనే సుప్రీంకోర్టుకు తెలిపింది. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాపార ప్రకటనల కేసులో యోగా గురు రాందేవ్, ఆయన అనుచరుడు బాలకృష్ణ, పతంజలి ఆయుర్వేద లిమిటెడ్‌పై దాఖలైన కోర్టు ధిక్కరణ కేసుపై సుప్రీంకోర్టు మే 14న తన తీర్పును రిజర్వ్ చేసింది.




## పదోన్నతుల్లో బదిలీలు

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



ఉద్యోగప్రస్థానంలో బదిలీలు అనివార్యమని నిబద్ధతతో పనిచేసిన గొప్ప గురువులను విద్యార్థులు ఎప్పటికీ మరిచిపోలేరని తాటిపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మాశెట్టి శ్రీనివాసులు అన్నారు. ఇటీవల తెలంగాణ టీచర్స్ బదిలీలు పదోన్నతుల్లో భాగంగా బదిలీ ఐన టీచర్స్ కు వీడ్కోలు సమావేశం శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. బదిలీ అయిన టీచర్స్ను విద్యార్థులు ప్రజా ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు,స్వర్ణలత, ఆసిఫ్ అలీ, ఝాన్సీ రాణి, యాదగిరి, మున్వర్,ప్రభాకర్,సీత, లింగయ్య ,సంతోష్, బాలకిషన్,వెంకన్న, వెంకటేశ్వర్లు ,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి వీడ్కోలు సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



డా.కోట చలం జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తిరుమలగిరి యందు పనిచేసి సూపర్ వైజర్ గాపదోన్నతి పొందిన శ్రీమతి వేల్పుల లలిత గారికి ఆరోగ్య సిబ్బంది సన్మానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు అరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు ప్రజలకు మంచి సేవలు చేసినప్పుడు మంచి గుర్తింపు పొందవచ్చునని తెలిపారు. సర్వీస్ లో పదోన్నతి పొందడం గొప్ప గుర్తింపుని ఇస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, డాక్టర్ పద్మావతి, సీహెచ్వో మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, పల్లె దవాఖానా డాక్టర్లు, అరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
10-07-2024




## పెండింగులు జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) డేవిడ్, జిల్లా అటవీ శాఖ అధికారి బత్తుల విశాల్, తదితరులతో కలిసి పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో వన మహోత్సవం, ప్లాంటేషన్ జియో ట్యాగింగ్, మహిళా శక్తి క్యాంటీన్, వ్యవసాయం, సీజనల్ వ్యాధులు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, ధరణి, పారదర్శకంగా బదిలీలు, తదితర అంశాలపై తీసుకోవలసిన చర్యల గురించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత అధికారులకు వారి వారి అంశాలలో ఎలాంటి పెండింగులు జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డోర్నకల్, మహబూబాబాద్ ఆర్డీఓలు నరసింహ, అలివేలు, జడ్పీ సీఈఓ నర్మద,డీపీఓ హరిప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారినీ డాక్టర్ కళావతి భాయ్, డిఎఓ అభిమన్యుడు, డీఈఓ రామారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి వెంకటరమణ, సంబధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టుకున్న ఎస్ఐ ఝూన్సీ

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్నగూడూర్ గ్రామంలో అల్లం వెల్లల్లి వ్యాపారం పేరుతో ఇళ్లు ఇళ్లు తిరిగి రేషన్ బియ్యంను కొని రైస్ మిల్లర్లకు అక్రమంగా సరఫరా చేస్తున్న తుర్కపల్లి మండలం , యాదాద్రి జిల్లా కి చెందిన భూక్యా శ్రీను ను పట్టుకొని 40 బస్తా మూటలు (10 క్వీట్టాలు) మరియు బండి సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి అతని పై కేసు నమోదు చేయనైనది. ఏఎస్ఐ మంగ నాయక్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మేఘ్య తండాలో సిత్లా పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



బంజారాలు పవిత్రంగా నిర్వహించే మొదటి పండుగ సిత్లా పండుగ సంప్రదాయం ప్రకారం ఆషాడ మాసంలో తొలకరి విత్తనాలు వేసిన తర్వాత సిత్లా భవాని పండుగను నిర్వహిస్తారు వాన కాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా కుండా సిత్లా భవాని కాపాడుతుందని బంజారాల విశ్వాసం పశు సంపద వృద్ధి చెందాలని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని అటవి సంపద తరగకూడదని సిత్లా మాతకు మొక్కులు చెల్లిస్తారు తండాలలో జీవనం సాగిస్తున్న వారిలో పెద్దమనుషులతో చర్చించి ఆషాడంలో ఒక మంగళవారం ఎంచుకొని సిత్లా పండగను నిర్వహిస్తారు. ఈ పండుగను ఏట మంగళవారం రోజు మాత్రమే నిర్వహించుకోవడం ఆనవాయితీ వస్తుంది సిత్లా భవాని పూజలో పాల్గొన్నలి తండా పెద్దమనిషి బాదావత్ రెడ్డి . భూక్య బాసు బాదావత్ చంద్రు చిన్నగూడూరు మండల సేవలల్ సేన అధ్యక్షులు బాదావత్ సురేష్, మాజీ సర్పంచ్ బాదావత్ జ్యోతి రాము చిన్నగూడూరు మండల కాంగ్రెస్ ఎస్టిసెల్ అధ్యక్షులు భూక్య వెంకన్న బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య చిరంజీవి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా రాంబాబు తండవాసులు. బాదావత్ శంకర్ బాదావత్ శివ, సాయిరాం రవి, బాదావత్ మల్లేశ్వర్ బాదావత్ దాశ్రు తదితరులు

## రష్యా సైన్యంలోని భారతీయులకు విముక్తి

(మొదటి పేజీ తరువాయి)..



దేశానికి చెందిన నాయకుడు ప్రపంచంలోనే అత్యంత కిరాతకుడిని కౌగిలించుకొన్నారు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

### మరో రెండు రష్యా నగరాల్లో కాన్సులేట్లు

ప్రధాని మోదీకి మంగళవారం రష్యా ప్రతిష్ఠాత్మక పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్ర్యూ ది అపోస్టల్'ను పుతిన్ అందజేశారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి చేసిన కృషికి ఈ గౌరవం ఇచ్చారు. ఈ అవార్డు అందుకొన్న తొలి భారతీయ నేత మోదీనే. రష్యాలోని కజన్, యెకాటెరిన్‌బర్గ్ నగరాల్లో భారత రాయబార కార్యాలయాలను తెరువనున్నట్టు మోదీ తెలిపారు.

# రుణమాఫీ తర్వాతే 'స్థానిక' ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)..



వైద్యరంగం, ఆరోగ్యపై సమీక్ష నిర్వహించారు. ఆ తర్వాత జిల్లా కేంద్రంలో ఎఎస్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల సభలో సీఎం ప్రసంగించారు."11 వేలకు పైగా పోస్టులతో డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. ఎన్నో ఏండ్లుగా జరగని డిఎస్సీని అడ్డుకోవాలని చూస్తున్నారు. గ్రూప్స్, డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని దొంగలు గూడుపుఠాని చేస్తున్నారు. పదేపదే పరీక్షలు వాయిదా వేయాలని ప్రతిపక్షం కుట్ర చేస్తోంది. పరీక్షలు పోస్ట్‌పోన్ చేయాలనే డిమాండ్ వెనుక కోచింగ్ సెంటర్ల కుట్ర దాగి ఉంది. వాళ్ల ధనదాహం కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. పరీక్షలు రద్దు చేయాలని కొన్ని కోచింగ్ సెంటర్ల యజమానులు నన్ను కూడా కలిశారు. ఉద్యోగాలు ఇవ్వాలని మా ప్రభుత్వం దైర్యం చేస్తే.. ఎప్పుడు పార్టీ బలహీనపడితే.. అప్పుడు కేసీఆర్ విద్యార్థులను ముందుకు తీసుకొస్తున్నారు. గతంలో శ్రీకాంతాచారి సహా ఎంతోమందిని పొట్టన పెట్టుకుని రాజకీయం నడిపారు. విద్యార్థుల చావులతో బీఆర్ఎస్ రాజకీయం చేస్తోంది. పరీక్షలు వాయిదా వేయాలని అమాయక విద్యార్థులు, నిరుద్యోగులను రెచ్చగొట్టడం కాదు. నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే బావ-బామ్మర్థులు ఇద్దరూ ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోండి. పరీక్షలు వాయిదా వేసేవరకు ఆర్ట్స్ కాలేజీ ముందు ఆమరణ దీక్ష చేయండి. మా ప్రభుత్వంలో విద్యార్థి, యువజనులకు నష్టం జరుగుతుందని నిజంగా వారు అనుకుంటే బిల్లా రంగాలు కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగండి' అని రేవంత్ అన్నారు.

### నిరుద్యోగులు నష్టపోకూడదనే ప్రభుత్వ ఆలోచన

గ్రూప్-1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో పిలవాలని ప్రతిపక్షం డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ తర్వాత ఎలా చేస్తారని వారే మళ్లీ కోర్టుకు వెళతారని అన్నారు. అలా చేయడం వల్ల నోటిఫికేషన్‌లో లేకుండా ఎలా పిలుస్తారని సుప్రీంకోర్టు పరీక్షను రద్దు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో బీఆర్ఎస్ కుట్ర ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్‌లో అమ్ముకున్నారని గుర్తుచేశారు. పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి నష్టం లేదన్నారు. నిరుద్యోగులు నష్టపోకూడదనేదే ప్రభుత్వ ఆలోచన అన్నారు. పరీక్షలు జరిగితే కేసీఆర్‌కు బీఆర్ఎస్‌కు పుట్టగతులు ఉండవనే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.

### పరీక్షలు రద్దు చేయబోం

నోటిఫికేషన్లు రద్దు చేస్తే.. ఇంటర్‌నెట్ మాఫియా బాగుపడటమేగాక ముఖ్యంగా నిరుద్యోగులకు భరోసా లేకుండా పోతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు 10 ఏండ్లు, రాష్ట్రం వచ్చిన తర్వాత మరో 10 ఏండ్లు ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురు చూశారని అన్నారు. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్టు చెప్పారు. విద్యార్థుల శవాల మీద తమ రాజకీయ భవిష్యతును నిర్మించుకోవాలనుకోవడం బీఆర్ఎస్‌కు భావ్యం కాదన్నారు. నాటి శ్రీకాంత్ మరణం లాంటివి మరోసారి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. నిరుద్యోగులకు న్యాయం చేసేందుకే పరీక్షలను వాయిదా వేయడం లేదని చెప్పారు.

తనదాకా వస్తేగానీ కేసీఆర్‌కు ఆ బాధ తెలియదు

'ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ మారుతున్నారని కేసీఆర్ మాట్లాడుతున్నారు. నాలుగు రోజులుగా హరీశ్, కేటీఆర్ ఢిల్లీలో తిరుగుతున్నారు. తనదాకా వస్తే గానీ కేసీఆర్‌కు ఆ బాధ తెలియదు. గత పదేండ్లలో ఎంతో మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకోలేదా?. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పాతిక రోజులు కాకముందే పడగొడతానని కేసీఆర్ అనలేదా?.. బీజేపీ బీఆర్ఎస్ ఒక్కటై ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూశారు. ఇప్పుడు కేసీఆర్, కేటీఆర్ ఏదోదో మాట్లాడుతున్నారు. మేం మీలా దొంగ దెబ్బ తీయడం లేదు. మీలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయలేదు. కాంగ్రెస్ పార్టీతో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవని ఆనాడే చెప్పాం. కేసీఆర్‌కు ఇక రాజకీయ మనుగడ లేదు. చేతనైతే అభివృద్ధికి సహకరించు.. లేకుంటే ఫామ్‌హౌజ్‌లో పండుకో.. కాదని కాళ్ల కింద కట్టెలు పెడితే వీపులు విమానం మోత మోగిస్తాం" అని బీఆర్ఎస్ నేతనుద్దేశించి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

రుణమాఫీ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు

రైతు రుణమాఫీ చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని వెల్లడించారు. అప్పుల రాష్ట్రంగా మిగిల్చిన తెలంగాణలో నెల దాటి 10 రోజులైనా వేతనాలు వచ్చేవి కావని, ఇప్పుడు తాము మొదటి తేదీనే ఉద్యోగుల వేతనాలిచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటున్నామని అన్నారు. తమ కార్యకర్తలు కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్‌ను తమ భుజాల మీద వేసుకొని ఈ జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలకుగాను 12 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎంపీని గెలిపించడం చారిత్రాత్మకం అన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ కౌన్సిలర్ పదవి ఏదైనా గెలుపు కోసం ఎమ్మెల్యేలతో పాటు తాను కూడా నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వడం ద్వారా వారి శ్రమను గౌరవిస్తామని హామీ ఇచ్చారు. గెలిస్తే పొంగడం.. ఓడితే కుంగడం కాదు.. మనోధైర్యంతో ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్య సదుపాయాలపై సమీక్ష నిర్వహించామన్నారు. బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, ఆర్డీఎస్, పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు ఈ ప్రభుత్వం అందరి సూచనలు, సలహాలు పాటిస్తుందన్నారు.


# కానిస్టేబుల్ అభ్యర్థులకు శుభవార్త



**హైదరాబాద్:** తెలంగాణలో కానిస్టేబుల్ శిక్షణకు ఎంపికై అనివార్య కారణాల వల్ల హాజరుకాలేక పోయిన 130 మంది అభ్యర్థులకు పోలీసు శాఖ శుభవార్త తెలిపింది. అభ్యర్థులకు మరోసారి అవకాశం కల్పిస్తున్నట్లు అదనపు డీజీ (ట్రైనింగ్) అభిలాష బిస్త్ ఒక ప్రకటనలో వెల్లడించారు. వీరికి జులై 22 నుంచి శిక్షణ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు నియామక మండలి సివిల్, ఎఆర్, రాష్ట్ర విభాగాలలో ఉద్యోగాలకు అభ్యర్థులను టిఎస్ఎల్‌పిఆర్‌బి ఎంపిక చేసిన సంగతి విదితమే. అభ్యర్థులకు గత ఫిబ్రవరిలో శిక్షణ ప్రారంభించారు. అయితే కొంతమంది అభ్యర్థులు పలు టెక్నికల్ కారణాల వల్ల శిక్షణకు హాజరు కాలేకపోయారు. అయితే జులై 22 నుంచి వీరికి శిక్షణ ప్రారంభం కానుంది. మొత్తం 9 నెలలు పాటు శిక్షణ కొనసాగనుంది. శిక్షణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్ని జిల్లాల ఎస్పిలు, కమిషనర్లను ఆమె కోరారు. తెలంగాణలో మొత్తం 16,604 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 ఏప్రిల్‌లో నోటిఫికేషన్ జారీ కాగా.. 15,750 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఇందులో 5,010 పోస్టులు టిఎస్ఎస్‌పి కానిస్టేబుల్ పోస్టులున్నాయి. తెలంగాణలో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు గత ఫిబ్రవరి 21 నుంచి శిక్షణ ప్రారంభమైన సంగతి విదితమే. రాష్ట్రవ్యాప్తంగా 28 కేంద్రాల్లో శిక్షణ నిర్వహించారు. హైదరాబాద్‌లోని రాజాబహదూర్ వెంకట్రామారెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీతోపాటు టిఎస్ఎస్‌పి బెటాలియన్లు, పోలీస్ శిక్షణ కళాశాలలు, జిల్లా శిక్షణ కేంద్రాలు, నగర శిక్షణ కేంద్రాల్లో శిక్షణ ఇచ్చారు. సివిల్, ఏఆర్, ఎస్ఏఆర్ సీపీఎల్, టీఎస్ఎస్‌పీ విభాగాలకు సంబంధించి మొత్తం 13,444 మంది కానిస్టేబుళ్లను ఎంపిక చేశారు. అయితే రాష్ట్రంలోని శిక్షణ కేంద్రాల్లో 11 వేల మందికి సరిపడా వసతులు మాత్రమే ఉన్నాయి. దీంతో టిఎస్ఎస్‌పి విభాగానికి చెందిన 5,010 మందికి కానిస్టేబుళ్లకు తాత్కాలికంగా వాయిదా వేసి, మిగిలిన వారికి శిక్షణ ప్రారంభించారు. ఆ తర్వాత వారికి శిక్షణ కొనసాగించారు. తాజాగా మిగిలిన వారికి శిక్షణకు సంబంధించిన పోలీసు నియామక బోర్డు కీలక ప్రకటన చేసింది. వివిధ కారణాలతో హాజరుకాని 130 మందికి రాష్ట్ర పోలీస్ అకాడమీ ఆహ్వానం పంపింది. వీరంతా ఈ నెల 22 లోపు ఆయా శిక్షణ కేంద్రాల్లో రిపోర్టు చేయాలని కోరింది. తెలంగాణలో కానిస్టేబుల్ మెయిన్ పరీక్షల ఫలితాలు గతేడాది మే 30న వెలువడిన సంగతి విదితమే. తుది రాతపరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నేపథ్యం, నేరచరిత్ర గురించి ఆరా తీసి ఎంపికైన వారి తుది జాబితాను పోలీసుశాఖ వెల్లడించింది. తుది ఫలితాలకు సంబంధించి ఎస్‌సీటీ పోలీసు కానిస్టేబుల్ సివిల్, ట్రాన్స్‌పోర్టు కానిస్టేబుల్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు 98,218, ఎస్‌సీటీ ఎస్ఐ సివిల్ పోస్టులకు 43,708, ఎస్‌సీటీ పోలీసు కానిస్టేబుల్ ఐటీ అండ్ సీవో ఉద్యోగాల్కు 4,564, ఎస్‌సీటీ ఎస్ఐ ఐటీ అండ్ సీవో పోస్టులకు 729, ఎస్‌సీటీ పోలీసు కానిస్టేబుల్ డ్రైవర్, డైవర్ ఆపరేటర్ ఉద్యోగాలకు 1,779బీ ఎస్‌సీటీ ఏఎస్ఐ ఎఫ్‌పీబీ ఉద్యోగాలకు 1,153బీ ఎస్‌సీటీ ఎస్ఐ పీటీవో ఉద్యోగాలకు 463, ఎస్‌సీటీ పీసీ మెకానిక్ పోస్టులకు 238 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. వీరి నుంచి 13,444 మంది కానిస్టేబుల్ శిక్షణకు పోలీసు శాఖ ఎంపిక చేసింది.

# ప్రజలతో నేతలకు కొంత గ్యాప్ వచ్చింది

(మొదటి పేజీ తరువాయి)..



తెలిపారు. పార్టీ ఫిరాయిం పులపై అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళతామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలన వదిలేసి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. అధికారులు తమ చేతుల్లో ఉన్నారని పేర్కొనటం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనమేనని ఎద్దేవాచేశారు. రాష్ట్రంలో పారిశుద్ధ్యం ఎక్కడికక్కడ పేరుకుపోవడం వల్ల ప్రజలు డెంగ్యూ, మలేరియా బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా పింఛన్లు ఇవ్వడం లేదని, గ్రామ పంచాయతీల్లో సిబ్బందికి జీతాలు రావటం లేదని, రైతులకు రైతుబంధు వేయటం లేదని, రాష్ట్రవ్యాప్తంగా కరెంట్ సమస్యలు తీవ్రం అవుతున్నాయని, ప్రజలు మళ్లీ ఇన్వర్టర్లు, జనరేటర్లు కొంటున్నారని, ఇలా ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. మార్పు వస్తుందని ఊదరగొట్టిన ప్రచారం పుణ్యమా అని కాంగ్రెస్‌కు పట్టం కడితే తమను ఏమార్చే రోజులు వచ్చాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

### ప్రశ్నిస్తే సహించలేకపోతున్నారు

తమ ఆత్మవిశ్వాసాన్ని అహంకారమని ప్ర చారం చేస్తున్నారని, అభివృద్ధిలో తమతో పోటీపడలేక కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పాలనపై సీఎం రేవంత్‌రెడ్డికి పట్టురాలేదని పేర్కొన్నారు. డబ్బు సంచులతో దొరికినవాడు తెలంగాణలో సీఎం అయ్యారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డికి అర్థబలం, అంగబలం అన్నీ ఉన్నా తమమీద పడి ఏడుస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్‌కు రెండేండ్ల సమ యం ఇస్తామని, ఆ తర్వాత క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజాపాలన అని గొప్పగా చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి.. సర్కారును ప్రశ్నిస్తే సహించలేకపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వ్య తిరేక పోస్టులు పెడితే పోలీసులతో ఫోన్లు చే యించి వాటిని డిలీట్ చేయిస్తున్నారని మండిపడ్డారు. తమకు ఉన్నది ఆత్మవిశ్వాసం అని, దురదృష్టవశాత్తు అహంకారమని ప్రచా రం చేయడం ఎంతవరకు సమంజసమని ప్ర శ్నించారు. సీఎం చంద్రబాబు, రేవంత్‌రెడ్డి సమావేశం వల్ల వచ్చే ఫలితాలను బట్టి తమ స్పందన ఉంటుందని అన్నారు. తెలంగాణకు చంద్రబాబు ఉపయోగపడితే మంచిదేనని అంటూ నే.. గతంలో ఆయన వైఖరినీ పరిశీలించాలి కదా? అని వ్యాఖ్యానించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066